

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నల్గొండ
యాదాద్రి
సూర్యాపేట

సోమవారం 22 డిసెంబర్ 2025 పేజీలు 8


# ఫిబ్రవరిలో మరో ఎన్నికల నగారా..!

**ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికలు జరిగే అవకాశం**
**ఎదురుచూస్తున్న ఆశావాహులు**
**మున్సిపల్ ఎన్నికలు ఆలస్యం అయ్యే పరిస్థితి**
**మున్సిపల్ వార్డుల విభజనకు సంబంధించి వివరాలను ఈసీకి అందించని ప్రభుత్వం**

తెలంగాణలో సర్పంచ్ ఎన్నికల హీట్ ముగియడంతో ఇప్పుడు అందరి ఫోకస్ ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలపై పడింది. ఈ ఎన్నికల ప్రక్రియ మొదలైతే మళ్లీ గ్రామాల్లో ఎన్నికల కోలాహలం మొదలుకానుంది. ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల కోసం ఆశావాహులు ఎదురుచూస్తున్నారు. ఈ ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తారనేది చర్చనీయాంశంగా మారింది. అయితే ఓటర్ల సమగ్ర సవరణ జాబితా సిద్ధం చేయాల్సి ఉండటం వల్ల ఈ ఎన్నికల నిర్వహణ ఆలస్యమవుతోంది. వచ్చే ఏడాది జనవరి తొలి వారంలో కేంద్ర ఎన్నికల సంఘం సమగ్ర సవరణ జాబితా విడుదల చేసే అవకాశముంది. ఇక ఫిబ్రవరిలో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు జరిగే అవకాశముందని తెలుస్తోంది.



**ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** సర్పంచ్ ఎన్నికల హడావుడి ముగియడంతో ఇప్పుడు అందరి చూపు ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికలపై పడింది. ఎన్నికల ప్రక్రియ మొదలైతే మళ్లీ గ్రామాల్లో ఎన్నికల కొలాహలం మొదలు కానుంది. హెూరాహూరిగా జరిగిన పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మద్దతుతో పోటీ చేసిన సర్పంచ్ అభ్యర్థులు అత్యధిక స్థానాల్లో గెలుపొందారు. టిఆర్ఎస్ కూడా గట్టి పోటీ ఇచ్చింది. మొత్తం మూడు విడుదలగా డిసెంబర్ 11, 14, 17 తేదీల్లోజరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎక్కువ స్థానాలను గెలుచుకొని మొదటి స్థానంలో నిలిచింది. అదేవిధంగా ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికలతో పాటు అటు మున్సిపల్ ఎన్నికలు కూడా జరగాల్సి ఉంది. వీటిని ఎప్పుడూ నిర్వహిస్తారనేది ఉత్కంఠ భరితంగా మారింది. సర్పంచ్ ఎన్నికలు ముగియడంతో ఇప్పుడు అందరూ ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తారని ఎదురుచూస్తున్నారు. నల్గొండ జిల్లాలో 346 ఎంపిటిసి, 31 జడ్పిటిసి సభ్యులకు, సూర్యాపేట జిల్లా లో 255 ఎంపీటీసీ, 23 జెడ్పిటిసి,యాదాద్రి భువనగిరి జిల్లాలో 117 ఎంపీటీసీలు, 17 జెడ్పిటిసి స్థానాలకు (మిగతా వార్త 2వ పేజీలో)

# పల్లెలకు కొత్తకళ



**నేడే నూతన సర్పంచుల ప్రమాణ స్వీకారం**
**ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు**
**కొలువు దీరనున్న సర్పంచ్ లు**

**సూర్యాపేట ప్రతినిధి, మేజర్ న్యూస్:** రెండేళ్ల అనంతరం కొత్త పాలకులు కొలువు దీరనుండడంతో పల్లెల్లో సందడి నెలకొంది. వారికి స్వాగతం పలికేందుకు ఆయా గ్రామాల కార్యదర్శిలు సన్నాహాలు చేస్తున్నారు. అందులో భాగంగా గ్రామ పంచాయతీలను తీర్చిదిద్దుతున్నారు. కావాల్సిన సామాగ్రిని సమకూరుస్తుండగా ఇక సమస్యలు తీరినట్లేనని గ్రామాలు అభివృద్ధి చెందనున్నాయని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.రెండేళ్ల తర్వాత గ్రామపంచాయతీలు కళకళలాడుతున్నాయి. నేడు సర్పంచుల ప్రమాణ స్వీకార కార్యక్రమాలకు ఏర్పాటు జరుగుతుండగా అంతకుముందే పంచాయతీ కార్యాలయ భవనాలను సుందరీకరిస్తున్నారు. రంగులతో ముస్తాబు చేయించారు. విద్యుత్ దీపాలతో అలంకరించారు .జిల్లాలో మొత్తం 486 గ్రామపంచాయతీలు ఉన్నాయి. మూడు విడతల్లో (మిగతా వార్త 2వ పేజీలో)

# పల్లెలను అభివృద్ధి పథంలో నడపండి



**ప్రజలిచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి**
**నూతన సర్పంచులను సన్మానించిన మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి**

**కోదాడ, మేజర్ న్యూస్:** కాంగ్రెస్ పార్టీ చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాల ను చూసి పల్లె ప్రజలు కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ లను గెలిపించారని, ప్రజలిచ్చిన అవకాశంతో నూతన సర్పంచులు పల్లెల అభివృద్ధికి తోడ్పడాలని భారీ నీటిపారుదల, పౌర సరఫరాల శాఖల మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. కోదాడ నియోజకవర్గంలో నూతనంగా గెలిచిన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ లను, ఉపసర్పంచ్ లను, వార్డు సభ్యులను ఆదివారం డేగ బాబు ఫంక్షన్ హాల్ లో జరిగిన అభినందన కార్యక్రమంలో ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి తో కలిసి సన్మానించారు.
( వార్త 2వ పేజీలో)

# పల్లెలను అభివృద్ధి పథంలో నడపండి





**ప్రథమ పౌరుడిగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లండి**
**వందల కోట్ల రూపాయలతో నియోజకవర్గంలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి.**
**గెలిచిన వారికి అభినందనలు.. ఓడిన వారికి పార్టీ అండగా ఉంటుంది**
**ప్రతి గ్రామానికి 30 ఇందిరమ్మ ఇల్లు ఇస్తాం.**
**నూతన సర్పంచులను సన్మానించిన మంత్రిఉత్తం, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి**

**కోదాడ, మేజర్ న్యూస్‌:** కాంగ్రెస్ పార్టీ చేపట్టిన అభివ ృద్ధి సంక్షేమ పథకాల ను చూసి పల్లె ప్రజలు కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ లను గెలిపించారని, ప్రజలిచ్చిన అవకాశంతో నూతన సర్పంచులు పల్లెల అభివ ృద్ధికి తోడ్పడాలని భారీ నీటి పారుదల, పౌరసరఫరాల శాఖల మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. కోదాడ నియోజకవర్గంలో నూతనంగా గెలిచిన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ లను, ఉపసర్పంచ్ లను, వార్డు సభ్యులను ఆదివారం డేగ బాబు ఫంక్షన్ హాల్ లో జరిగిన అభినందన కార్యక్రమంలో ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి తో కలిసి సన్మానించారు. అనంతరం మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ రానున్న పది సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలో ఉంటుందని, ప్రభుత్వం చేపట్టే సంక్షేమ పథకాలను అభివ ృద్ధిని ప్రథమ పౌరుడిగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని, అలాగే గ్రామాలలో శాంతిభద్రతలను కాపాడాలని సూచించారు. కోదాడ నియోజకవర్గంలో వందల కోట్ల రూపాయలతో అభివ ృద్ధి పనులు నిర్మాణ దశలో ఉన్నాయని, నియోజకవర్గ అభివ ృద్ధికి ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి నిత్యం ప్రణాళికలు రూపొందిస్తూ నాపై ఒత్తిడి చేసి మంజూరు చేయించుకుంటున్నారని, అది నియోజకవర్గ ప్రజల అదృష్టమని అన్నారు. గెలిచిన సర్పంచ్ లకు అభినందనలు తెలుపుతూ, ఓడిన వారికి పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. నూతన సర్పంచులను ప్రోత్సహించేందుకు ప్రతి గ్రామానికి 30 ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని, అందుకు అర్హులైన వారి జాబితాను తయారు చేయాలని సూచించారు . కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి నా రెండు సంవత్సరాలలో ఒక్కరోజు కూడా సెలవు తీసుకోకుండా ప్రజల కోసమే పని చేస్తున్నామని తెలిపారు.ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత పేదోడు కడుపునిండా అన్నం తినేలా ఆరు కేజీల ఉచిత సన్న బియ్యం ఇస్తున్నామని, అర్హులందరికీ నూతన రేషన్ కార్డులు మంజూరుచేశామని, 200యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం, యువతకు ఉద్యోగ కల్పన లాంటి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తు ముందుకు వెళ్తున్నామని తెలిపారు.కోదాడ పట్టణంలో 30 పడకల ఆసుపత్రిని 26 కోట్లతో వంద పడకల ఆసుపత్రికి అప్డేట్ చేపించి నిర్మాణ పనులు జరుగుతున్నాయని, అలాగే 50 కోట్ల రూపాయలతో జవహర్ నవోదయ విద్యాలయాన్ని మంజూరు చేపించి త్వరలో పనులు ప్రారంభమవుతాయనిఅన్నారు.పంచాయతీరాజ్,ఆర్ అండ్ బి ఆధ్వర్యంలో వందల కోట్లతో రహదారులు నిర్మిస్తున్నామని పాత సబ్ స్టేషన్ లకు మరమ్మత్తులు చేపించి, నూతన సబ్ స్టేషన్ లను నిర్మించి విద్యుత్ సరఫరా లో ఎలాంటి అంతరాయం లేకుండా సరఫరా చేస్తున్నామని తెలిపారు.మోతె మండలంలో 300 కోట్ల రూపాయలతో 45వేల ఎకరాలకు నీరు అందించే మోతె లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు మంజూరు చేసి భూసేకరణ పనులు జరుగుతున్నాయని, రెడ్లకుంట లిఫ్ ఇరిగేషన్ కు 40కోట్లు మంజూరుచేసి వచ్చే జూన్ నాటికి అందుబాటులో కి తెచ్చేలా పనులు జరుగుతున్నాయని, శాంతినగర్లో 50 కోట్లతో 5000 ఎకరాలకు నీరు అందించేలా నూతన లిఫ్ట్ ఇరిగేషన్ పథకం పనులు జరుగుతున్నాయని, జూన్ చివరి నాటికి పూర్తయి సాగునీరు అందించేందుకు పనులు జరుగుతున్నాయని, 9 లిఫ్ట్ ఇరిగేషన్ కు మరమ్మతులు చేపట్టి పైపులైన్లు నిర్మించామని,రెడ్ల కుంట మేజర్ కాల్వకు లైనింగ్ చేస్తున్నామని కోదాడ, హుజూర్నగర్ నియోజకవర్గాల్లో ప్రతి ఎకరాకు నీరందించి సస్య శ్యామలం చేసేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు.ప్రస్తుతం రాజకీయాలు డబ్బుమ యమయ్యాయని గతంలో అభివ ృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేస్తే ఓట్లు వేశారని ఇప్పుడు పూర్తిగా కమర్షియల్ కావడం చాలా బాధాకరమని, ఇలాం టి రాజకీయాలను ఎవరూ ప్రోత్సహించకూడదని ఈ సందర్భంగా మంత్రి సూచించారు. గ్రూప్ తగాదాల వల్ల కొన్నిచోట్ల తక్కువ మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసిన అభ్యర్థులు ఓడిపోవడం జరిగిందని గ్రామస్థాయిలో, మండల స్థాయిలో, నియోజకవర్గ స్థాయిలో నాయకుల తగాదాల వల్ల పార్టీకి చెడ్డ పేరు వస్తే సహించేది లేదని ప్రతి ఒక్కరూ పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేయాలని హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు,పి సి సి డెలిగేట్ చింతల లక్ష్మీనారాయణ రెడ్డి, మాజీ సర్పంచ్లు ఎర్నేని వెంకటరత్నం బాబు, పార సీతయ్య, అనిమల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## డిసెంబర్ 22 నుండి గొర్రెలు, మేకల సామూహిక నట్టల నివారణ కార్యక్రమం

**నల్గొండ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్‌:** నేటి నుండి డిసెంబర్ 31 వరకు గొర్రెల, మేకల సామూహిక నట్టల నివారణ కార్యక్రమం ఉంటుందనిజిల్లా పశు వైద్య పశు సంవర్ధక అధికారి డాక్టర్ జి. వి .రమేష్ తెలిపారుజిల్లా లోని మొత్తం 10 లక్షల గొర్రెలకు , 3 లక్షల మేకలకు డిసెంబరు 22 నుండి 31 వరకు. సామూహికంగా నట్టల నివారణ మందులు ఉచితంగా త్రాగించబడతాయని తెలిపారు. జిల్లా లోని 32 మండలాలలో మొత్తం 250 మంది సిబ్బంది 78 జట్లగా ఏర్పడి ఈ కార్యక్రమం లో పాల్గొంటారని తెలియ చేశారు. గొర్రెల, మేకల శరీరంలో నులిపురుగులు, కార?పు జలగలు,పొట్ట జలగలు , బద్దె పురుగులు మొదలయినవి ఉండటం వలన జీవాలు నీరసిస్తాయి,వీటిలో పెరుగుదల మందగించడం, రక్తహీనత, ఎదరాకపోవటం,బలహీనమైన పిల్లలు జన్మించటం, వ్యాధుల బారినపడటం మొదలయినవి సంభవిస్తాయి. జీవాలలో ఒక క్రమ పద్ధతిలో నట్టల నివారణ మందులు త్రాపించటం వలన అంతరపరాన్న జీవులు నశించి ఆరోగ్యంగా ఉంటాయి.ప్రతి గొర్రె , మేక కనీసం రెండు కిలోల బరువు పెరుగతుంది.వీటిలో ఒకే ఈతలో ఎక్కువ పిల్లలు పుట్టే అవకాశం వుంటుంది. ఇతర అంటు వ్యాధులు సోకే అవకాశాలు తక్కవగా ఉంటాయి. కావున జీవాల పెంపకందార్లు అందరూ ఈ సదవకాశాన్ని వినియోగించుకొని వారి మందలకు నట్టల నివారణ మందులు త్రాగించుకోవలసినదిగా విజ్ఞప్తి చేస్తున్నాం. అదే విధంగా అంతర్ పరాన్నజీవుల బారిన పడకుండా మేపులో కూడా జాగ్రత్త వహించాలి .మేపిన ప్రాంతంలోనే మరల మేపకుండ కనీసం 21 రోజుల వ్యవధి పాటించినట్లయితే పరాన్నజీవి జీవిత చక్రాన్ని నశింప చేయవచ్చు ఇలా చేయటం వలన పరాన్నజీవులు నశిస్తాయి. ఇవే కాకుండా ప్రభుత్వం నుండి గొర్రెలకు చిటుక వ్యాధి,బొబ్బ రోగం, పారుడు వ్యాధి,నీలి నాలుక వ్యాధి టీకాలు,మేకలలో బొబ్బ రోగం , పారుడు వ్యాధి టీకాలు ప్రతి సంవత్సరం ఉచితంగా ఇస్తున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా లోని ప్రజా ప్రతినిధులు పాల్గోని వారి విలువైన సలహాలు, సూచనలు అందించి కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసినదిగా విజ్ఞప్తి చేశారు.

## చెత్త బండి వస్తలేదు మోరీలు తీస్తా లేరు



మోత్కూర్,మేజర్ న్యూస్: మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలోని వడ్డెర కాలనీకి చెత్త బండి వస్తలేదు,మోరీలు తీస్తాలేరని ఓ వాట్సాప్ గ్రూప్ లో ఆ కాలనీకి చెందిన ఓ వ్యక్తి ఆదివారం చెత్త పేరుక పోయిన ఫోటోలు పోస్ట్ చేశారు. వెంటనే మున్సిపల్ అధికారులు స్పందించి తమ సిబ్బందితో ఆ కాలనీకి చెత్త వాహనాన్ని పంపించి చెత్తను, మోరీలను శుభ్రపరచడంతో ఆ కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు. ప్రజలు దోమల బారిన పడి అనారోగ్య పాలు కాకుండా ఎప్పటికప్పుడు పేరుకుపోయిన చెత్తను తొలగించాలని, మోరీలను శుభ్రపరచాలని పలువురు కోరుచున్నారు.

## ఫిబ్రవరిలో మరో ఎన్నికల నగారా..!

(మొదటి పేజీ తరువాయి)

ఎన్నికలు జరగాల్సి ఉంది. అదేవిధంగా మున్సిపల్ కౌన్సిలర్ల ఎన్నిక కూడా జరగాల్సి ఉంది. ఈ ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తారు అనేది చర్చనీయాంశంగా మారింది. అయితే ఓటర్ల సమగ్ర సవరణ జాబితా సిద్ధం చేయాల్సి ఉండటం వల్ల ఈ ఎన్నికల నిర్వహణ ఆలస్యం అవుతుందని తెలుస్తుంది. వచ్చే ఏడాది జనవరి తొలి వారంలో కేంద్ర ఎన్నికల సంఘం సమగ్ర సవరణ జాబితాను విడుదల చేసే అవకాశం ఉంది. ఈ జాబితా ప్రకారం ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం భావిస్తుంది. సర్పంచ్ ఎన్నికలతో పాటు ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికలు నిర్వహించాల్సి ఉన్నప్పటికీ న్యాయపరమైన చిక్కుల వల్ల నిలిచిపోయినట్లు సమాచారం. ఓటర్ల సవరణ జాబితా వచ్చిన తర్వాత ఈ ఎన్నికలు నిర్వహించనున్నారు. ఓటర్ల సవరణ జాబితా అందిన తర్వాత వార్డుల వారిగా ఓటర్ల విభజన చేయాల్సి ఉంది. దీంతో జనవరి చివరినాటికి ఎన్నికల నిర్వహించే అవకాశం లేదని తెలుస్తుంది. ఇక ఫిబ్రవరిలో ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎన్నికలు జరిగే అవకాశం ఉందని కొందరు చెప్తున్నారు. మున్సిపల్ ఎన్నికలను కూడా వీటితో పాటే నిర్వహించాల్సి ఉంది. అయితే మున్సిపల్ వార్డుల విభజనకు సంబంధించి వివరాలను ప్రభుత్వం ఇంకా ఈసీకి అందించలేదు. ఈ ప్రక్రియ పూర్తయిన తర్వాత మున్సిపల్ ఎన్నికలు జరిగే అవకాశం ఉంది. దీంతో ఫిబ్రవరిలో మిగిలిన స్థానిక సంస్థలకు ఎన్నికలు జరిగే అవకాశం ఉందని సమాచారం. సర్పంచ్ ఎన్నికల్లో గెలిచిన జోష్ లో ఉన్న కాంగ్రెస్ రాబోయే ఎన్నికల్లో కూడా గెలిచి తీరుతామని భావిస్తుంది. ప్రతిపక్ష బి ఆర్ఎస్ కూడా ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికల్లో పార్టీ గుర్తులు ఉంటాయని అప్పుడైతే అత్యధిక స్థానాల్లో గెలుపొందుతామని ధీమాతో ఉంది. ఏదేమైనప్పటికీ స్థానిక సంస్థల ఎన్నికలు జనవరి చివరినాటికి నిర్వహించే అవకాశం లేదని రాజకీయ మేధావులు భావిస్తున్నారు.

## ఇక పల్లెలకు కొత్తకళ

(మొదటి పేజీ తరువాయి)

ఎన్నికల నిర్వహించగా అధికార కాంగ్రెస్ ముందంజలో ఉంది. ప్రతిపక్ష బీఆర్ఎస్ సైతం హెూరాహెూరీగా పోరాడింది. బిజెపి పట్టు కోల్పోయింది. కొత్తగా పాలకవర్గం తమ పరిపాలన ప్రారంభించేందుకు అణువుగా గ్రామ పంచాయతీలను సిద్ధం చేశారు.రంగులతో పాటు కొత్తగా కుర్చీలు పాలకవర్గ సభ్యుల వివరాలను భవనాల గోడలపై రాయించారు. కొన్ని పంచాయతీల్లో ప్రధాన వీధుల్లో భారీ ఎల్ఈడిలు ఏర్పాటు చేయించారు .

**నేడే ప్రమాణ స్వీకారం..**

నూతన పాలకవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారం ఈనెల 20న చేపట్టాలని తొలత అనుకున్నారు. శనివారం కావడంతో తేదీని మార్చాలని కొందరు నేతలు ప్రభుత్వ పెద్దల దృష్టి కి తీసుకెళ్లారు. దీంతో ఆ సమయాన్ని ఈనెల 22న సోమవారం మార్చుతున్నట్లు పంచాయతీరాజ్ శాఖ ఉన్నతాధికారులు ప్రకటించిన విషయం తెలిసిందే. సోమవారం జిల్లాలోని ఆయా గ్రామాల్లో గల గ్రామ పంచాయతీ ల్లో నూతన సర్పంచ్ లతో ప్రత్యేక అధికారులు ప్రమాణ స్వీకారం చేయించనున్నారు.

## ఆలయంలో విశేష పూజలు
## యాదగిరిగుట్టలో భక్తజన సందోహం



**యాదగిరి కొండ, మేజర్ న్యూస్:** పంచనారసింహులు కొలువై ఉన్న యాదాద్రి పుణ్యక్షేత్రంలో అదివారం భక్తజనుల ఆరాధనలు శాస్త్రోక్తంగా కొనసాగాయి. ఆదివారం సెలవురోజు కావడంతోయాదగిరిగుట్ట శ్రీలక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో పెరిగిన భక్తుల రద్దీ పెరిగింది. ఉదయం నుంచే తమ కుటుంబ సభ్యులతో క్యూలైన్ల లో బారులు తీరిన భక్తులు..భక్తుల రద్దీ అధికంగా ఉండడంతో ఆలయ మాడవీధులు,కళ్యాణకట్ట, పుష్కరిణి, వ్రత మండపం, వాహనాల పార్కింగ్, ఘాట్ రోడ్డు పరిసరాలు భక్తులతో కిటకిటలాడాయి. ధర్మ దర్శనం. ఒండున్నర గంటల సమయం,ప్రత్యేక ప్రవేశ దర్శనం. గంటన్నర సమయం పట్టింది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు క్షేత్రాన్ని సందర్శించి హరి, హరులను దర్శించుకున్నారు. భక్తులు తమ కుటుంబీకులతో కొండ కింద లక్ష్మీ పుష్కరిణిలో పుణ్యస్నానాలు ఆచరించి, సంకల్పం చేపట్టారు. పలువురు తలనీలాలు సమర్పించారు. శ్రీసత్యనారాయణస్వామి వ్రతాలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు.యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారిని కుటుంబ

# కల్తీ గుళికలతో మోసపోయిన రైతులకు నష్టపరిహారం ఇవ్వాలి

**రామన్నపేట మేజర్ న్యూస్:**యాదాద్రి భువనగిరి జిల్లారామన్నపేట మండలంలోని కక్కిరేణి గ్రామంలో నారు మడి,వెదజల్లె నారు గుళికల మూలంగా సుమారుగా 300 ఎకరాల సరిపడే నారు ఎండి పోవడంతోఈ విషయాన్ని తెలుసుకొని వెంటనే ఆ గ్రామాన్ని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మేక అశోక్ రెడ్డి రైతుల పొలాలను సందర్శించిన అనంతరం మాట్లాడుతూ యసంగి పంటలో రైతులకు పురుగుమందులు వ్యవసాయ అధికారులు సూచనల మేరకు ఇవ్వాల్సి ఉంది. కానీ వారి నిర్లక్ష్యం మూలంగా దీనిపై సంబంధిత డీలర్,సేల్స్ మెన్ పట్టించుకోకపోవడంతో మళ్లీ దున్ని నారు పోసిన కోత దశలో నీరు అందక పంటకాలం పెరిగి దిగుబడి తగ్గి అదనంగా మరింత ఆర్థిక భారంతో రైతులు నష్టపోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై వెంటనే జిల్లా కలెక్టర్, వ్యవసాయ అధికారులు స్పందించి గ్రామాన్ని సందర్శించి రైతులకు ఎకరానికి 25 వేల రూపాయలు నష్టపరిహారము కంపెనీ యజమాని,డీలర్ పై పీడీ యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేయాలని లేని పక్షంలో రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన తెలిపారు.పూర్తి వివరాల్లోకి వెళితే.. రామన్నపేట మండలంలోని కక్కిరేణి గ్రామంలో గత 20 రోజుల క్రితం దాదాపు 300 ఎకరాలకు సంబంధించిన 30 మంది రైతులు క్లోమాట 10జి 5 కేజీల గుళికలు వాడిన వారం రోజులోపు నారు , ఎద జల్లిన నారు పూర్తిగా ఎండిపోయింది దీనిపై సంబంధిత డీలర్ , సేల్స్ మెన్ రైతులు పిలిపించి వరి నారులు పరిశీలిస్తే వాతావరణ సమస్య అని మళ్లీ వేరే ఇద్దరి రైతుల వద్ద



నారుకు సపరేటుగా ఎటు నాలుగు పీట్ల భాగం పీల్పు వేసి అదే గుళికలను డెమోగా కంపెనీ వారిచే వేయించడం జరిగింది అయినా మళ్ళీ వారం రోజుల్లో ఆ నారు కూడా ఎండిపోయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారుఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షులు గన్నెబోయిన విజయభాస్కర్ , నాయకులు సురేందర్ రెడ్డి గ్రామ రైతులు పిట్ట కృషా?రెడ్డి ముక్కామల రవి , కన్నెబోయిన యాదయ్య , జగన్ , వెంకటేశ్వర్లు , మల్లేశం , కమలాకర్ , శ్రీను , సైదులు , యాదయ్య , వెంకన్న , జైకిషన్ ,రామచంద్రం , సురేష్,నాగేష్ , నరేష్ , తదితరులు పాల్గొన్నారు.

# కడవరకు కమ్యూనిస్టు కార్యకర్తగా దుర్గయ్య



చిట్యాల,మేజర్ న్యూస్‌: తను నమ్మిన సిద్ధాంతం కోసం కడవరకు ఎర్రజెండా వదలని నిజమైన కమ్యూనిస్టు కార్యకర్తగా ఎదిగిన వ్యక్తి మాదగోని దుర్గయ్య అని సిపిఎం మాజీ కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు అన్నారు.చిట్యాల మండలం తాళ్ళ వెల్లంల గ్రామంలో ఆదివారం నాడు జరిగినకా, మాదగోని దుర్గయ్య సంతాప సభ కు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.సిపియం గ్రామ శాఖ కార్యదర్శి గా,పాల సంఘం సొసైటీ చైర్మన్ గా, పేదల ఇండ్ల స్థలాల కోసం జరిపిన భూ పోరాటం లో దుర్గయ్య సేవలు మరువలేనివని చెప్పారు.తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట సమయంలో వారి తండ్రి లింగయ్య చిన్న కాపర్తి గ్రామానికి చెందిన పాశం పుల్లారెడ్డి హత్య కేసు లో జైలు జీవితం గడిపారు అని కొనియాడారు.వారి సోదరుడు మాదగోని భిక్షపతి ట్రేడ్ యూనియన్ నాయకులుగా, సీనియర్ సిటిజన్స్ సమస్యల పరిష్కారం కోసం ఎనలేని కృషి చేస్తున్నారని చెప్పారు. దుర్గయ్య చిత్ర పటానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, సీనియర్ నాయకులు పామనుగుళ్ళ అచ్చాలు, మండల నాయకులు ఐతరాజు నర్సింహా, లడే రాములు,కట్ట వెంకటేశం,పామనుగుళ్ళ ధశరథ, వివిధ పార్టీల నాయకులు వడ్డెపల్లి లక్ష్మిపతి,పజ్జూరి అజయ్ రెడ్డి, జనగాం అంజయ్య, ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

# రాజీ మార్గమే రాజమార్గం



**మిర్యాలగూడ, మేజర్ న్యూస్:** చిన్న చిన్న కేసులను లోక్ అదాలత్ లో పరిష్కరించుకుని సత్వరం ప్రశాంతత పొందాలని రాజీమార్గమే రాజమార్గమని మిర్యాలగూడ ఐదో అదనపు జిల్లా జడ్జి కెవి.చంద్రశేఖరరావు అన్నారు. ఆదివారం స్థానిక కోర్టు సముదాయంలో జరిగిన జాతీయ లోక్ అదాలత్ ప్రారంభ కార్యక్రమంలో రోడ్డు ప్రమాద బాధిత కుటుంబానికి రూ.5లక్షల చెక్ అందజేశారు. ఈ సందర్భంగా కోర్టులో ప్రమాద బాధితులు రూ.15 లక్షలు చెల్లించాలని 2022లో కేసు వేశారని, కేసు పూర్తి కావడానికి సంవత్సరాలు పట్టిందని, రాజిమార్గం రాజమార్గమని భావించినేడు భీమా కంపెనీతో లోక్ అదాలత్ లో 5లక్షల రూపాయలు పొంద గలిగారని ఆయన అన్నారు. చెక్ బౌన్స్, రోడ్డు ప్రమాదాలు భార్య భర్తల తగాదాల కేసులు పెండింగ్ పెట్టకుండా సత్వరం పరిష్కరించుకోవాలని ఆయన కోరారు. కేసుల పరిష్కారమే లక్ష్యంగా పట్టుకు పోకుండా మెట్టు దిగి, మధ్య వర్తిత్వం ద్వారా పరిష్కరించుకోవాలని ఆయన కోరారు. లోక్ అదాలత్ లో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి పవన్ కుమార్, ఒకటో అదనపు జూనియర్ సివిల్ జడ్జి లావణ్య రాణి, రెండో అదనపు జూనియర్ సివిల్ జడ్జి అరుణ్ తేజ్, బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు నేతి సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి అలుగుబెల్లి భూపతిరెడ్డి, గేమ్స్ కార్యదర్శి కొంక వెంకన్నలు పాల్గొన్నారు.

# ప్రమాణస్వీకారం చేస్తున్న పాలకవర్గాలకు శుభాకాంక్షలు



**ఆలేరు, మేజర్ న్యూస్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని 16 గ్రామాలలో నూతనంగా ప్రమాణ స్వీకారం చేస్తున్న సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు,వార్డు సభ్యులందరికీ కాంగ్రెస్ మండల నాయకులు బుగ్గ నవీన్ హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందంరేగా బుగ్గ నవీన్ మాట్లాడుతూ ప్రజలిచ్చిన విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ పార్టీ భేదాలకు అతీతంగా గ్రామాభివృద్ధే లక్ష్యంగా పాలకవర్గాలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను సమగ్రంగా అధ్యయనం చేసి,ప్రజల అవసరా లకు అనుగుణంగా నిర?యాలు తీసుకుంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు.ముఖ్యంగా గ్రామాల అభివృద్ధిలో మౌలిక సదుపాయాలైన డ్రైనేజీ వ్యవస్థ,త్రాగునీటి సరఫరా,వీధి దీపాల నిర్వహణ,రోడ్ల అభివృద్ధి వంటి అంశాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు.అలాగే ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటూ పారదర్శక పాలన అందించాలన్నారు.

# మదనాపురం నూతన సర్పంచ్‌కు ఘనంగా సన్మానం



**చింతపల్లి, మేజర్ న్యూస్‌:** మదనాపురం గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చెందే దిశగా పాటుపడతానని గ్రామ నూతన సర్పంచి జంగిటి.విజయలక్ష్మి శ్రీనివాస్ యాదవ్ అన్నారు. చింతపల్లి.మండల పరిధిలోని మదనాపూర్ గ్రామంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో ఘనంగా విజయం పొందిన జంగిటి. విజయలక్ష్మి . శ్రీనివాస్ యాదవ్ కు. రంగారెడ్డి జిల్లా యాచారం మండలం మొండి గౌరెల్లి గ్రామానికి చెందిన. సీనియర్ కాంగ్రెస్ నాయకులు యట్టి .లక్ష్మయ్య ఘనంగా శాలువాతో సన్మానించారు.. అనంతరం గ్రామ సర్పంచి విజయలక్ష్మి శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ మదనాపురం గ్రామంలో 10 సంవత్సరాలుగా పరిపాలన చేసిన బిఆర్ఎస్ సర్పంచులు తమ జేబులు నింపుకోవడం తప్ప గ్రామానికి ఏలాంటి అభివృద్ధి చేయలేదని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ ఆయాములో గ్రామంలోని అనేకమంది నిరుపేదలకు ఇందిరమ్మండ్లు, రేషన్ కార్డులు. పెన్షన్లు. ఉచిత కరెంటు. ఉచిత బస్ సౌకర్యం. 500 కే గ్యాస్ సిలిండర్. సన్న బియ్యం పంపిణీ. ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి. దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ తదితర ప్రజాప్రతినిధులతో మదనాపూర్ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి జంగిటి.నరసింహా యాదవ్. గుద్దటి .నరసింహ.. గ్రామంలోని నూతన వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. నేడే ప్రమాణ స్వీకారం. మదనాపురం గ్రామంలో ప్రమాణ స్వీకారానికి భారీ ఏర్పాట్లు చేసినట్లు నూతన సర్పంచ్ జంగిటి. విజయలక్ష్మి అన్నారు. ఉప సర్పంచ్,వార్డ్ నెంబర్లు , వివిధ పార్టీల నాయకులు ,గ్రామ ప్రజలు అందరూ రావాలని కోరారు.

# నేడే సర్పంచుల ప్రమాణ స్వీకారం

చింతపల్లి మేజర్ న్యూసు మూడవ విడత ఎన్నికల్లో భాగంగా చింతపల్లి మండలంలో 36 గ్రామపంచాయతీలుండగా కాంగ్రెస్ పార్టీకి చెందిన నాలుగు పంచాయతీలు ఏకగ్రీవం అయ్యాయ.36 మంది సర్పంచ్ అభ్యర్థులు కాగా 19 మంది కాంగ్రెస్ అభ్యర్థులుగా గెలుపొందగా అందులో 4గురు కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 11మంది బి ఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులుగా గెలుపొందారు. 6 మంది సర్పంచ్ స్వతంత్ర అభ్యర్థులుగా గెలుపొందారు. సోమవారం అధికారులు సర్పంచుల చేత ప్రమాణస్వీకారం చేయిస్తారు. ఆయా గ్రామాలలో సర్పంచ్ అధ్యక్షతన వార్డు నెంబర్ల చేత గ్రామసభ నిర్వహిస్తారు. గెలుపొందిన సర్పంచ్ అభ్యర్థులకు సోమవారం 22వ తేదీ ప్రమాణ స్వీకారాలు జరుగుతాయని రిటర్నింగ్ అధికారి , ఎంపీడీవో .సుజాత తెలిపారు.

# వార్డ్ మెంబర్‌కు ఘన సన్మానం



**ఆలేరు,మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర కుమ్మరి సంఘం ఆలేరు మండల అధ్యక్షుడు గంగాధరి సుధీర్ కుమార్ ఆధ్వర్యంలో ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో గుండ్ల గూడెం గ్రామ వార్డ్ మెంబర్‌గా పోటీ చేసి ఘన విజయం సాధించిన కుమ్మరి ముద్దుబిడ్డ గంగాధరి లత శ్రీనివాస్ గార్లను ఆదివారం ఆలేరు మండల కుమ్మరి సంఘం తరపున ఘనంగా సన్మానించారు.సందరరేగా సంఘం నాయకులు మాట్లాడుతూ కుమ్మరి కులానికి చెందిన మహిళ ప్రజాప్రతినిధిగా ఎన్నిక కావడం గర్వకారణమని పేర్కొన్నారు. సన్మాన కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు గంగాధరి పరమేశ్వర్,జిల్లా మీడియా అధ్యక్షుడు గంగదారి శ్రావణ్ కుమార్,మండల ఉపాధ్యక్షుడు శనిగరం హరీష్ ,ప్రధాన కార్యదర్శి జీవిలకపల్లి సత్యనారాయణ,మండల అసోసియేట్ అధ్యక్షుడు కొరుటూరి బాల్ రాజు తదితర జిల్లా,మండల స్థాయి కుమ్మరి సంఘం నాయకులు పాల్గొన్నారు.

# ప్రమాణ స్వీకార కార్యక్రమం కొరకు గ్రామపంచాయతీల స్పెషల్ ఆఫీసర్లు వీరే

**నార్కట్ పల్లి, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని ఈనెల 22 న ప్రమాణ స్వీకార కార్యక్రమం, గ్రామపంచాయతీల వారిగా స్పెషల్ ఆఫీసర్ల వివరాలు ఇలా ఉన్నాయి. ఏపీ లింగోటం, మాధవి ప్రియ, ఏఈ ఇరిగేషన్ ), అక్కినపల్లి( ఆంజనేయులు), అమ్మనబోలు ( భార్గవ్ సంతోష్ ), ఔర వాణి( ప్రసన్న లక్ష్మి), బి వెల్లంల( శ్రీశైలం ), బాజ కుంట( ఆంజనేయులు), బెండలపహాడ్ ( అరుణ), చెరువుగట్టు ( నరసింహ), చిన్న నారాయణపురం ( రజిత), చిన్న తుమ్మల గూడెం ( మల్లికార్జున్), చిప్పలపల్లి( మల్లికార్జున్ ), చౌడంపల్లి( నవీన్ కుమార్), దాసరి గూడెం ( వెంకటేశ్వరరావు ), గోపాలయపల్లి ( నాగరాజు), జువ్విగూడెం ( సంతోష), కొండపాక గూడెం ( నవీన్ కుమార్), ఎం ఎడవల్లి ( గౌతమ్ ), మాంద్ర ( రవి), నార్కట్పల్లి ( సుధాకర్), నెమ్మాని( అజయ్), పల్లెపాడు అరుణ, పోతినేనిపల్లి ( గౌతమ్ ), షాపల్లి రమేష్, షేర్వాయిగూడెం జీడికల్లు ( పోతినేనిపల్లి గౌతమ్ ), షాపల్లి రమేష్, తిరుమలగిరి రవి, తొండలవాయి (యాదయ్య ), ఎల్లారెడ్డిగూడెం ( ఉమేష్), ఏనుగుల దొరి ( హారిక) అందుబాటులో ఉంటారని ఉమేష్ కుమార్ తెలిపారు.

# బీమా రంగంలో 100% విదేశీ పెట్టుబడుల నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నాం

## లియాఫీ పోరాట ఫలితంగానే ఇన్సూరెన్స్ పై జీఎస్టి రద్దు

కోదాడ, మేజర్ న్యూస్: కేంద్ర ప్రభుత్వం భీమా రంగంలో ప్రస్తుతం ఉన్న విదేశీ పెట్టుబడుల పరిమితిని 100 శాతానికి పెంపు నిర?యాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఏజెంట్ల అసోసియేషన్ నాయకులు తెలిపారు. ఆదివారం కోదాడ పట్టణం బాలాజీ నగర్ ఏజెం ట్ల అసోసియేషన్ భవనంలో అధ్యక్షులు కంజుల మోహన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. భీమా రంగంలోకి విదేశీ సంస్థలు రావడం మూలాన దేశ సంపద విదేశాలు కొల్లగొట్టుకుపోయే ప్రమాదం ఉందన్నారు. ఈ నిర?యంతో దేశీయ బీమా సంస్థలు దెబ్బ తినడమే కాకుండా సామాన్య ప్రజలు పొదుపు మొత్తాలకు రక్షణ కరువు అవుతుందన్నారు. అదేవిధంగా తమ అసోసియేషన్ లియాఫీ ఆధ్వ ర్యంలో హక్కులను కాపాడుకునేందుకు ఏజెంట్ల సమస్యలపై రాజీలేని పోరా టాలు చేశామని గుర్తు చేశారు. అనేకసార్లు జీఎస్టి రద్దుకై ఢిల్లీలో ధర్నాలు చేశా మని తమ అసోసియేషన్ లియాఫీ పోరాటాల ఫలితంగానే కేంద్ర ప్రభుత్వం ఇన్సూరెన్స్ జీఎస్టీ రద్దు చేసింది అన్నారు. అందరం కలిసికట్టుగా ఉండి సం ఘాన్ని అభివృద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు. సంఘంగా కలిసి పోరాటం చేస్తేనే మన హక్కులను సాధించుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా



నూతన కార్యవర్గ అధ్యక్షులుగా కంజుల మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా వట్టికూటి మల్లేష్, కోశాధికారిగా పసుపులేటి చిన్న వీరయ్య లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సౌత్ సెంట్రల్ జోనల్ కోశాధికారి బుడిగ వెంకటయ్య, జోనల్ జాయింట్ సెక్రటరీ కొప్పోజు సూర్యనారాయణ, సౌత్ సెంట్రల్ జోన్ మెంబర్ కాంతారావు డివిజన్ అధ్యక్షులు పోతుల రామస్వామి, ప్రధాన కార్యదర్శి దొంతినేని సునీల్ కుమార్, కోశాధికారి రమణారెడ్డి కోదాడ గౌరవ సలహాదారులు పోతుగంటి వెంకటాద్రి, మధుర వెంకటరెడ్డి పాల్గొన్నారు.

# ఘనంగా వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు



నాగార్జునసాగర్ ,మేజర్ న్యూస్: నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీ హిల్ కాలనీలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సంబరాలు ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు స్థానిక కమలా నెహ్రూ ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లు బ్రెడ్ పంపిణీ చేశారు. అనంతరం హిల్ కాలనీ మెయిన్ బజార్ లో కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీం జగన్ కోసం సభ్యులు విజయ్, పుల్లారావు, బద్రి, చందులాల్, శివ, రమణ, వెంకటేష్, సురేష్, భూపతి రవి, రాయపూడివిజయ్, నాని, శివ నాయక్, కార్తీక్, వర్షిత్, రాము, భరత్, విష?, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

# 72వ పురుషుల జిల్లా కబడ్డీ జట్టు ఎంపిక



ఆలేరు, మేజర్ న్యూస్: యాదాద్రి భువనగిరి జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఫ్రెండ్స్ క్లబ్ సహకారంతో స్థానిక జడ్పీహెచ్ఎస్ ఆలేరు క్రీడా మైదానంలో 72వ పురుషుల జిల్లా కబడ్డీ జట్టును ఎంపిక చేశారు.ఈ ఎంపిక కార్యక్రమాన్ని జిల్లా ప్రధాన కార్యదర్శి పూల నాగయ్య మరియు మాజీ క్రికెట్ క్రీడాకారులు ఖాదర్ బాషా ప్రారంభించారు.ఈ ఎంపికల్లో ఎంపికైన క్రీడాకా రులు డిసెంబర్ 25 నుండి 28 వరకు కరీంనగర్‌లోని అంబేద్కర్ స్టేడియంలో జరిగే రాష్ట్రస్థాయి కబడ్డీపోటీల్లో యాదాద్రిభువనగిరి జిల్లాను ప్రాతినిధ్యం వహిం చనున్నారు.ఈ సందర్భంగా కబడ్డీ అసోసియేషన్ ఉపాధ్యక్షులు బుర్ర మహేం దర్ యాదవ్ ఎంపికైన క్రీడాకారులకు దుస్తులు అందజేశారు. కార్యక్రమంలో గాయకులు సిమ్మి సిద్దులు,రాష్ట్ర రెఫరీ మరాఠీ లింగస్వామి,అసోసియేషన్ జాయింట్ సెక్రె టరీ పూ ల చంద్రకుమార్,వేమ ఉపాధ్యాయులు రాకేష్,యాట సందీప్, కర్నాకర్, ప్రదీప్, ఫ్రెండ్స్ క్లబ్ సభ్యులు రాహుల్ తేజ,ఈశ్వర్,తేజ, చందేశ్వర్, మల్లెల వరుణ్, పూల కళ్యాణ్, వట్టెపు మాధవ్, దళపతి, నిఖిల్, చందన్, దొంతిరి ప్రసాదరెడ్డి పాల్గొన్నారు.

# లోక్ అదాలత్ ద్వారా 481 కేసులు పరిష్కారం



రామన్నపేట, మేజర్ న్యూస్: యాదాద్రి భువనగిరి జిల్లారామన్నపేట కోర్టు పరిధిలో మొత్తం 481 కేసులకు పరిష్కారం లభించింది. ఆదివారం నాడు రామన్నపేట సీనియర్ సివిల్ జడ్జ్ జి.సబిత, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ కోర్టు జడ్జి, అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఎస్.శిరీష, సెకెండ్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు జడ్జి డి. సత్తయ్య లు కలిసి కోర్టు హాల్ లో జాతీయ లోక్ అధాలత్ ను నిర్వహించారు. రామన్నపేట జ్యుడిషియల్ సంబంధించి రామన్నపేట, వలిగొండ, మోత్కూరు, అడ్డగుడూరు స్టేషన్ పరిధిలో క్రిమినల్ కేసులు 112, ప్రీ లిటికేషన్ కేసులు 02, బ్యాంక్ కేసులు 09, ఇతర పెట్టి కేసులు 358 పరిష్కరించుకున్నారు. బ్యాంక్ కేసులు ద్వారా 5,95,169/- రూపాయలు అమౌంట్ రికవరీ చేయబడినట్లు తెలిపారు. అనంతరం జడ్జీ మాట్లాడుతూ క్షణిక ఆవేశాలతో అప్పటి పరిస్థితులలో కేసులు పెట్టుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ డబ్బులు, సమయం వ ృధా చేసుకోవడం బదులు రాజమార్గమే యాజమార్గంగా కోర్టు పరిధిలో నిర్వహించే లోక్ ఆధాలత్ వినియోగించుకొని సమస్యలు పరిష్కరించుకోవడానికి కక్షిదారులు ముందుకు రావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ లు, పలు మండలాల ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్లు, వివిధ పోలీస్ స్టేషన్ ల సిబ్బంది, కోర్టు సిబ్బంది, లీగల్ సర్వీసెస్ టీమ్ సభ్యులు బత్తుల గణేష్, కానుగంటి శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు



కనగల్, మేజర్ న్యూస్: మండలంలోని ధర్వేశిపురం స్టేజి వద్ద గల శ్రీ రేణుక ఎల్లమ్మఆలయంలో ఆదివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మ వారికి అభిషేకాలు, కుంకుమార్చనలు, సామూహిక వ్రతాలు నిర్వహించారు. ఆలయం ముందున్న శివుని విగ్రహానికి కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. మరి కొంతమంది భక్తులు బోనాలతో వచ్చి డప్పు చప్పులు నడుమ ఆలయ ప్రదక్షిణలు చేసి అమ్మవారికి ఇష్టమైన నైవేద్యం సమర్పించారు. కోరిన కోరికలు నెరవేరాలని ముడుపులు కట్టి ముక్కులు తీర్చుకున్నారు. ఇదిలా ఉంటే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ సిబ్బంది అన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో అర్చక స్వాములు, సిబ్బంది పాల్గొన్నారు.

# రూ. కోటి 25 లక్షలతో టాకా రోడ్డు వెడల్పు పనులు: ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



మిర్యాలగూడ, మేజర్ న్యూస్:మిర్యాలగూడ పట్టణంలోని ప్రధాన రహదారి అయిన టాకా రోడ్డు చిన్నదిగా ఉండడంతో ట్రాఫిక్ సమస్యతో ప్రజలు ఇబ్బం దులు పడుతుండడంతో శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ స్థానిక నాయకులు అధికారులతో కలిసి రాకా రోడ్డును కాలినడకన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ అభివృద్ధి కార్యక్రమాలతో భాగంగా 1 కోటి 25 లక్షలతో టాకా రోడ్డు వెడల్పు పనులకు మంజూరు చేయించడం జరిగిందని రోడ్డు విస్తరణ పనులనుప్రారంభించి త్వరగా పూర్తి చేయాలని అధి కా రులను ఆదేశించారు. కాలినడకన వెళ్లి రోడ్డును సందర్శించిన ఎమ్మెల్యే స్థానిక ప్రజలు చిరువ్యాపారులతో కలిసి మాట్లాడటం జరిగింది. ఈ సందర్భం గా మున్సిపల్ కమిషన్ మాట్లాడుతూ మిర్యాలగూడపట్టణంలో 74 కోట్లతో నిర్వహిస్తున్న పలు అభివృద్ధికార్యక్రమాలకుఎమ్మెల్యే సహకారంతో మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి , ఎంపీ రఘువీర్ రెడ్డి శంకుస్థా పన చేయడం జరిగిందన్నారు.అందులో భాగంగా 1 కోటి 25 లక్షలతో టాకా రోడ్డు వెడల్పు పనులకు మంజూరు చేయడం జరిగిందని నాన్స్ ప్రకారం అతిత్వరలో మార్కింగ్ చేసి పనులు పూర్తి చేస్తామని ఆయన తెలిపారు.ఈ కార్య క్రమంలో పట్టణ కాంగ్రెస్ నాయకులు నూకల వేణుగోపాల్ రెడ్డి , చిలుకూరి బాలు, పొదిల శ్రీనివాస్, పొదిల వెంకన్న, బలుగూరి శ్రీనివాస్, లక్ష్మణ్ , మున్సిపాలిటీ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఓడినా, గెలిచినా ప్రజా సేవే నా లక్ష్యం



తుంగతుర్తి, మేజర్ న్యూస్:మండల పరిధిలోని అన్నారం గ్రామంలో మొన్న జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో సర్పంచిగా నిలబడి ఓడిపో యిన కుంచాల ప్రవీణ్ రెడ్డి మాట్లా డుతూ ప్రజలు నా వెన్నంటూ ఉండి నన్ను ముందుకు నడిపించిన నాయ కులకు కార్యకర్తలకు ప్రత్యేక ధన్య వాదాలుతెలియజేశారు.నేను ఓడినా, గెలిచినా ప్రజల తీర్పు ఎలా ఉన్నా ప్రజల మధ్యనే ఉంటా గ్రామంలో ఏ సమస్య ఉన్న నా ద ృష్టికి వస్తే పరి ష్కా రం చేసే బాధ్యత నాది అంటూ ప్రజా సేవే నా లక్ష్యం ప్రజల కోసమే నా జీవితం అంటూ ప్రజలకు ఏ ఆపద ఉన్న ఏ కష్టం ఉన్న నేను ఉన్నాను అని భరోసా కల్పిస్తున్నారు. గ్రామం కోసం ఎల్లవేళలా అందుబాటులో ఉండి గ్రామంలోని గ్రామ ప్రజలకు సేవలందిస్తానని తెలిపారు.

# మెగా మహిళా ఉచిత వైద్య శిబిరం




గుర్రంపోడ్, మేజర్ న్యూస్: గుర్రంపోడ్ మండలానికి చెందిన తెలంగాణ అమెరికా తెలుగు సంఘం ప్రతినిధులు చింతరెడ్డి క ృషా?రెడ్డి,జయలక్ష్మి,ప్రవీణ్ రెడ్డి, ప్రశాంతి ల ఆధ్వర్యంలో ఆదివారం గుర్రంపోడు మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ నందు మహిళలకు ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహిం చారు.ఈ వైద్య శిబిరానికి మండలంలోని మహిళలు భారీగా తరలివచ్చి వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ వైద్య శిబిరంలో వివిధ విభాగాల ప్రముఖ వైద్యు లు సుమారు 500 మంది మహిళలకు థైరాయిడ్,గరకోశ మరియు క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్టులను నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఉచిత వైద్య శిబిరానికి హాజరైన మహిళలకు భోజన వసతి ఏర్పాటు చేశారు. వైద్య శిబిరానికి హాజరైన మహిళలు మాట్లాడుతూ.. మహిళలకు సంబంధించిన వివిధ రకాల ఆరోగ్య సమస్యలపై స్క్రీనింగ్ టెస్టులు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేసిన తెలంగాణ అమెరికా తెలుగు సంఘం వారికి ధన్య వాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల వైద్యులు, మెడికల్ అసిస్టెంట్లు,తెలంగాణ అమెరికా తెలుగు సంఘం ప్రతినిధులు,మండలంలోని మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# 2 సంవత్సరాలలో రూ.3 వేల కోట్ల అభివృద్ధి

**-తుంగతుర్తి నియోజకవర్గం అభివృద్ధి నా లక్ష్యం**
**-రానున్న 3సంవత్సరాలలో మరింత అభివృద్ధి చేస్తా**
**- ఎన్నిక వచ్చిన కాంగ్రెస్ పార్టీదే విజయం**
**- తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్**



**తిరుమలగిరి, మేజర్ న్యూస్:** రెండు సంవత్సరాల వ్యవధిలో దాదాపు 3వేల కోట్ల తో తుంగతుర్తి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశానని, రానున్న మూడు సంవత్సరాల వ్యవదిలో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసి నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకుంటానని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గ్రామపంచాయతీ ఎన్నికల్లో గెలిచిన కాంగ్రెస్‌పార్టీ సర్పంచ్‌లను శాలువాలతో తో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామస్థాయి నుంచి పార్టీకి లభించిన ప్రజాదరణ, ప్రజాస్వామ్యానికి బలమైన సంకేతమని ఆయన వ్యాఖ్యానించారు. గ్రామ పాలనలో ప్రజల నమ్మకాన్ని కాంగ్రెస్ పార్టీ నిలబెట్టుకుందని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ కార్డులు, సన్న బియ్యం, ఇందిరమ్మ ఇండ్లు, రైతు రుణమాఫీ, ఇందిరమ్మ చీరలు, వడ్డీ లేని రుణాలు, ఇలాంటి సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం చేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. అంతేకాకుండా నియోజకవర్గంలోని ఎస్సారెస్పీ కాలువ ద్వారా 12 వేల ఎకరాలకు నీళ్లు అందిస్తున్నామని అన్నారు. త్వరలో దేవాదుల నీళ్లు నియోజకవర్గానికి అందుతాయని తెలిపారు."అభివృద్ధి, సంక్షేమం అనే ద్విముఖ వ్యూహంతో గ్రామాలను ముందుకు తీసుకెళ్లడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని అన్నారు. సర్పంచుల విజయం పార్టీపై ప్రజలకు ఉన్న విశ్వాసానికి నిదర్శనం" అని పేర్కొన్నారు. ప్రజల ఆకాంక్షలను కార్యరూపంలో పెట్టేందుకు సర్పంచులు సమిష్టిగాకృషి చేయాలని సూచించారు. అదే ఉత్సాహం ,అదే ఐక్యతతో రానున్న ఎంపీటీసీ,జడ్పీటీసీ ఎన్నికల్లోనూ పార్టీ బలపరిచిన అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, రైతు–కార్మిక–పేదల పక్షాన తీసుకుంటున్న నిర్ణయాలు గ్రామీణ ప్రజల్లో ఆశావహ వాతావరణాన్ని కల్పించాయని ఎమ్మెల్యే తెలిపారు. ఎన్నికల్లో విజయం సాధించిన సర్పంచులు ప్రజలకు మరింత చేరువై పారదర్శక పాలన అందించాలని,అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వై నరేష్, పట్టణ అధ్యక్షులు పేరాల వీరేష్,వర్కింగ్ ప్రెసిడెంట్ జుమ్మీలాల్ నాయక్,మండల నాయకులు,పార్టీ కార్యకర్తలు,స్థానిక ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. విజేత సర్పంచులు పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ, ప్రజల ఆశయాలకు అనుగుణంగా పని చేస్తామని హామీ ఇచ్చారు. గ్రామీణ రాజకీయాల్లో కాంగ్రెస్ విజయం కొనసాగుతుందన్న విశ్వాసాన్ని ఈ సన్మానం మరింత బలపరిచిందని పాల్గొన్నవారు అభిప్రాయపడ్డారు.

## ఏళ్ల బయ్యన్నకు సన్మానం



**చిట్యాల, మేజర్ న్యూస్:** లంబాడీ జీవన శైలి, గ్రామీణ సంస్కృతి, సంప్రదాయాలను పోటో గ్రఫీ ద్వారా కళాత్మకంగా ప్రతిబింపజేసే ఫోటోలు తీసిన సీనియర్ జర్నలిస్టు, ప్రముఖ పోటో గ్రాఫర్ ఏళ్ల బయ్యన్న కు జాతీయ స్థాయి స్పెషల్ చిత్రం లంబాడా అవార్డు పొందడం పట్ల సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య లు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా చిట్యాలలో ఆదివారం నాడు సిపిఎం మండల బృందం తో కలిసి వెళ్ళి బయ్యన్న ను శాలువాలతో సత్కరించి, సన్మానం చేశారు. డిసెంబర్ 13నుండీ 15వ తేదీ వరకు ఖమ్మం జిల్లా ఇల్లందు మండలం రాళ్ళబండ గ్రామంలో జరిగిన దేశ వ్యాప్త ఫోటోగ్రఫీ పోటీలు నిర్వహించగా ఆ పోటీ లో బయ్యన్న అవార్డు పొందారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీనియర్ జర్నలిస్టు గా, ప్రముఖ పోటో గ్రాఫర్ గా ఉన్న బయ్యన్న కృషి అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమం లో సిపిఎం సీనియర్ నాయకులు శీలా రాజయ్య, మండల నాయకులు బొబ్బిలి సుధాకర్ రెడ్డి, ఐతరాజు యాదయ్య,గుడిసె లక్ష్మీనారాయణ,లడే రాములు, పంది నరేష్, బొడ్డు బాబురావు, గాదె ఎల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ బకాయి వసూళ్లకు విన్నూత్న ఆఫర్



**చండూరు, మేజర్ న్యూస్:** మున్సిపాలిటీ పరిధిలోని విద్యుత్ వినియోగదారుల సంబంధించి ఇంటి బకాయి బిల్లులకు మరియు దుకాణపుల బకాయి బిల్లులకు వినూత్న ఆఫర్ ప్రకటించాడు చండూరు టౌన్ లైన్ మాన్ యం.డి.షరీఫ్ పాష. ఈ సంవత్సరం డిసెంబర్ నెల వరకు ఉన్న గృహ , వాణిజ్య కరెంటు బకాయి బిల్లులు పూర్తిగా చెల్లిస్తే విద్యుత్ వినియోగదారుల అవసర నిమిత్తం వారికి ఒరిజినల్ టపారియా టెస్టర్ ఇవ్వబడుతుందని ఇట్టి అవకాశం డిసెంబర్ 30 వ తేదీ వరకే ఉంటుందని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ప్రతి నెల గృహ మరియు వాణిజ్య సంస్థలు గడువు తేది లోపల కరెంటు బిల్లులు చెల్లించాలని లేనిచో అపరాధ రుసుము విధించి ఎట్టి సమాచారం లేకుండా నే విద్యుత్ కనెక్షన్ ను తొలగించబడుతుందని ఆయన అన్నారు.

## నూకల రంగారెడ్డికి నివాళులు



**గరిడేపల్లి, మేజర్ న్యూస్:** ఎర్ర జెండా ముద్దుబిడ్డ నూకల రంగారెడ్డి అని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి సభ్యులు గన్నా చంద్రశేఖర్ సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు. మండల కేంద్రంలో వయోభారంతో మృతి చెందిన సిపిఐ నాయకుడు నూకల రంగారెడ్డికి నివాళులర్పించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ గరిడేపల్లి మండల కేంద్రంలో రైతాంగ ఉద్యమాల్లోనూ, అలాగే వ్యవసాయ కార్మిక సంఘ పోరాటాల్లోను ముందుండి పోరాడిన, దొడ్డ నరసయ్య దొడ్డ నారాయణరావు పాల్వాయి రాంకోటేశ్వరరావు ల నాయకత్వంలో హుజూర్నగర్ పాత తాలూకాలో నిర్వహించిన అన్ని ప్రజా ఉద్యమాల్లో నూకల పాల్గొన్నారని వారు గుర్తు చేశారు. నివాళులర్పించిన వారిలో బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాల ధనుంజయ నాయుడు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు మండల సిపిఐ కార్యదర్శి కడియాల అప్పయ్య మఠంపల్లి మండల కార్యదర్శి పున్నయ్య, సిపిఐ నాయకులు త్రిపుర%శీ% సుధాకర్ రెడ్డి, ఎడవల్లి అంజన్ రెడ్డి బీసీ హక్కుల సాధనసమితి జిల్లా సహాయకార్యదర్శి కొమ్రరాజు వెంకట్ పాల్గొన్నారు.

## బాలశంకర్‌కు ఘన సన్మానం



**ఆలేరు, మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర కుమ్మరి సంఘం ఆలేరు మండల అధ్యక్షుడు గంగాధరి సుధీర్ కుమార్ ఆధ్వర్యంలో ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో కొలనుపాక గ్రామ వార్డ్ మెంబర్‌గా పోటీ చేసి ఘన విజయం సాధించిన తేరాల బాలశంకర్‌ను ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కుమ్మరి కులానికి చెందిన యువకుడు ప్రజాప్రతినిధిగా ఎన్నిక కావడం గర్వకారణమన్నారు. కుమ్మరి సంఘం ఎల్లప్పుడూ ప్రజాప్రతినిధులకు అండగా ఉంటుందని,సామాజిక ఐక్యతతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం జిల్లా ఉపాధ్యక్షుడు గంగాధరి పరమేశ్వర్,జిల్లా మీడియా అధ్యక్షుడు గంగదారి శ్రావణ్ కుమార్,మండల ఉపాధ్యక్షుడు శనిగరం హరీష్,ప్రధాన కార్యదర్శి జీవిలకపల్లి సత్యనారాయణ ,మండల అసోసియేట్ అధ్యక్షుడు కొరుటూరి బాల్ రాజు,కొలనుపాక గ్రామ కుమ్మరి సంఘం అధ్యక్షుడు తేరాల సిద్ధులు పాల్గొన్నారు.

## నేడు సర్పంచ్ గా ప్రమాణ స్వీకారం



**చౌటుప్పల్, మేజర్ న్యూస్:** చౌటుప్పల మండలం కాట్రేవు గ్రామం సర్పంచిగా బోయ మహేంద్రమణి ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికలలో ఎస్సి మహిళ రిజర్వ్ కావడంతో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన బిజెపి సర్పంచ్ అభ్యర్థిగా ఆమె బరిలో నిలిచారు. ప్రజల విశ్వాసంతో గ్రామ ప్రథమ పౌరురాలిగా ఎన్నికయ్యారు. నేడు గ్రామ సర్పంచిగా అధికారికంగా పదవీ ప్రమాణ స్వీకారం చేయనున్నారు.

## నేడు నేరడుగొమ్ము సర్పంచ్ ప్రమాణ స్వీకారం



**నేరడుగొమ్ము,మేజర్ న్యూస్:** నేరడుగొమ్ము మండల కేంద్రానికి నూతనంగా ఎన్నికైన సర్పంచ్ పులికంటి సుధాకర్ సోమవారం ప్రమాణ స్వీకారం చేయబోతున్నారు. ఈసందర్భంగా నా గెలుపుకు సహకరించిన పార్టీ నాయకులు, కార్యకర్తలు,గ్రామ ప్రజలు, ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమానికి హాజరై విజయవం తం చేయగలరని సర్పంచ్ పులికంటి సుధాకర్ కోరారు.

## నేడు మునుగోడు సర్పంచ్ గా పాలకూరి రమాదేవి ప్రమాణ స్వీకారం



**మునుగోడు,మేజర్ న్యూస్:** మునుగోడు మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్‌గా పాలకూరి రమాదేవి ప్రమాణ స్వీకారం చేయనున్నారు. మొన్నటి వరకు భర్త పాలకూరి నరసింహ గౌడ్ మునుగోడు మేజర్ గ్రామ పంచాయతీ క-ఆప్షన్ సభ్యుడిగా పనిచే శారు. నేడు భార్య ప్రజల విశ్వాసంతో సర్పంచ్‌గా బాధ్యతలు చేపట్టడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి, పారదర్శక పాలన, మహిళలు,యువత సంక్షేమం, మౌలిక సదుపాయాల బలోపేతం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. కుటుంబ సేవా సంప్రదాయాన్ని కొనసాగిస్తూ, పార్టీలకు అతీతంగా అందరినీ కలుపుకొని ముందుకు సాగుతానని ఆమె హామీ ఇచ్చారు.

## నేడే పెద్దకొండూరు సర్పంచిగా శిరీష ప్రమాణ స్వీకారం



**చౌటుప్పల్, మేజర్ న్యూస్ :** చౌటుప్పల మండలం పెద్ద కొండూరు గ్రామ సర్పంచ్ గా ఎన్నికైన గుండబోయిన శిరీష-ఇస్తారి యాదవ్ గ్రామ ప్రథమ పౌరురాలిగా సేవలందించనున్నారు. గ్రామపంచాయతీ ఎన్నికలలో బీసీ మహిళ రిజర్వ్ కావడంతో కాంగ్రెస్ సిపిఎం బలపరిచిన బిఆర్ఎస్ అభ్యర్థిగా ఆమె బరిలో నిలిచారు. ప్రజల విశ్వాసంతో గ్రామ ప్రథమ పౌరురాలిగా ఎన్నిక య్యారు. నేడు గ్రామ సర్పంచిగా అధికారికంగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు.

# 30 ఏళ్ళ క్రితం భర్త...నేడు భార్య సర్పంచ్..!

**మంచితనానికి కలిసొచ్చిన పదవి**
**అత్యధిక మెజారిటీతో**
**పట్టం కట్టిన ప్రజలు**
**నేడు సింగారం సర్పంచ్ గా**
**కుంభం అండాలు రవీందర్ రెడ్డి**
**పదవి ప్రమాణ స్వీకారం**

**మునుగోడు,మేజర్ న్యూస్:**
మునుగోడు మండలం సింగారం గ్రామం ప్రజలు ప్రజాస్వామ్య చరిత్రలో గుర్తుండిపోయే విధంగా మంచితనానికి పట్టం కట్టారు. సుమారు 30 ఏళ్ల క్రితం 1988 నుంచి1995 వరకు భర్త కుంభం రవీందర్ రెడ్డి గ్రామ సర్పంచ్‌గా ప్రజలకు సేవలందించి మంచి పేరు సంపాదించారు.ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో గ్రామం జనరల్ మహిళకు రిజర్వ్ కావడంతో నేడు అదే కుటుంబానికి చెందిన భార్య కుంభం అండాలు రవీందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థిగా బరిలో నిలిచారు.గ్రామ అభివృద్ధే లక్ష్యంగా, ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు సాగుతామని హామీ ఇస్తూ ఎన్నికల బరిలోకి దిగిన కుంభం అండాలు రవీందర్ రెడ్డి, తనయుడు కుంభం సురేందర్ రెడ్డి కాంగ్రెస్‌పార్టీ నాయకుల సహకారంతో ప్రజలు అత్యధిక మెజా రిటీతో పట్టం కట్టారు. ప్రజల అపార విశ్వాసంతో సర్పంచగా ఎన్నికై నేడు పదవి ప్రమాణ స్వీకార బాధ్యతలు చేపట్టుతుండటంతో గ్రామంలో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.నేడు ఆమె అధికారికంగా సింగారం గ్రామ సర్పంచ్‌గా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని శుభాకాంక్షలు తెలపనున్నారు. పార్టీలకు అతీతంగా అందరినీ కలుపుకొని పోవడం వంటి గుణాలు ఈ విజయానికి ప్రధాన కారణమని గ్రామ పెద్దలు చెబు తున్నారు.మంచితనం ఎప్పుడూ ఓడదు అన్న నమ్మకాన్ని సింగారం గ్రామ ప్రజలు తమ ఓటుతో మరోసారి నిరూపించారని స్థానికులు అభిప్రాయ పడుతున్నారు.ఇక ఈ కుటుంబ సేవా సంప్రదాయం మరోతరానికి కూడా కొనసాగుతోందని గ్రామస్తులు ప్రశంసిస్తున్నారు. తండ్రి బాటలో నడుస్తూ ప్రజాసేవను అలవర్చుకున్న తనయుడు కుంభం సురేందర్ రెడ్డి గ్రామ యువతతో కలిసి సామాజిక కార్యక్రమాలు, అభివృద్ధి పనుల్లో చురుకుగా పాల్గొంటూ ముందుండి నడిపిస్తున్నారని తెలిపారు.



యువతకు మార్గనిర్దేశం చేస్తూ, గ్రామ అభివృద్ధిలో భాగస్వాముల్ని చేయడంలో ఆయన పాత్ర కీలకమని అంటున్నారు.ప్రమాణ స్వీకార అనంతరం సింగారం గ్రామంలో మౌలిక సదుపాయాల అభివృద్ధి, తాగునీరు, రహదారులు, పారిశుధ్యం, పాఠశాలలు, గ్రామ పంచాయతీ సేవల బలోపేతం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని నూతన సర్పంచ్ వెల్లడించారు. ప్రజల సహకారంతో సింగారం గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని ఆమె ధీమా వ్యక్తం చేశారు.

## ఆత్మీయ సమ్మేళనం కరపత్రం ఆవిష్కరణ



మునగాల, మేజర్ న్యూస్: మునగాల మండల పరిధిలోని నర్సింహాపురం గ్రామ పంచాయతీ ఆవరణంలో ఆదివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఇటీవల తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల లో గెలిచిన సర్పంచ్ అభ్యర్థులకు రాష్ట్రస్థాయి ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఇండిపెండెంట్ అభ్యర్థిగా నరసింహపురం గ్రామ పంచాయతీ సర్పంచి అభ్యర్థిగా విజయం సాధించిన వేమూరి సత్యనారాయణ, చింతలపాలెం మండలం వజినేపల్లి సర్పంచ్ కొండపల్లి సుందర్రావు లను. తెలంగాణ రాష్ట్ర స్థానిక మాజీ ప్రజాప్రతిని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మేడి శంకర్ ఆధ్వర్యంలో సన్మానించారు, ఫిబ్రవరి 2న నూతనంగా ఎన్నికైన సర్పంచులకు ఏఎస్ఆర్ వృక్షం ఇన్ఫ్రా డెవలపర్స్ చైర్మన్ మహిళా విభాగం రాష్ట్ర గౌరవ అధ్యక్షురాలు ఆవుల నాగలక్ష్మి సైదేశ్వరరావు ల ఆధ్వర్యంలో యాదగిరిగుట్ట లో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు రాష్ట్ర అధ్యక్షులు మేడి శంకర్ తెలిపారు, ఈ కార్యక్రమంలో ఎస్ ఆర్ వృక్షం డెవలపర్ చైర్మన్ ఆవుల సైనేశ్వరరావు,వజినేపల్లి ఉప సర్పంచ్ రామిశెట్టి హరీష్, కిన్నెర వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## తాటికొల్ గ్రామ సర్పంచి నేడు ప్రమాణ స్వీకారం




**దేవరకొండ, మేజర్ న్యూస్:** దేవరకొండ మండలం తాటికోల్ గ్రామ సర్పంచిగా చలమల్ల విజయ్ నేడు ప్రమాణ స్వీకారం చేయుచున్న సందర్భంగా ఆదివారం ఎమ్మెల్యే బాలునాయక్ కు ప్రమాణ స్వీకారానికి ఆహ్వానించారు. చల్లమల్ల విజయ్ తన సమీప అభ్యర్థి బొడ్డు గోపాల్ పై 690 ఓట్ల అత్యధిక మెజారిటీ తో గెలుపొందారు. ప్రమాణ స్వీకారానికి నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండల నాయకులు,గ్రామ నాయకులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని దిగ్విజయం చేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీలో చురుకైన పాత్ర పోషించిన విజయ్ ప్రజా సమస్యలపై .అనేక పోరాటాలు చేశారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను త్వరితగతిన ఎమ్మెల్యే బాలునాయక్ అండదండలతో పరిష్కారం కోసం కృషి చేస్తానని అన్నారు ఎమ్మెల్యే బాలు నాయక్ ప్రధాన అనుచరుడిగా ఉన్నారు.

## డంపింగ్ యార్డ్ తొలగించాలని ఎమ్మెల్యే కు వినతి

**చిట్యాల,మేజర్ న్యూస్:**
చిట్యాల మున్సిపాలిటీ పరిధి, లోని ఒకటో వార్డు శివనేనిగూడెంలో డంపింగ్ యార్డ్ ఉండడం వల్ల అనేక అనారోగ్య సమస్యలు ఎదుర వుతున్నాయని ,వాయు కాలుష్యం ఏర్పడి స్థానికులకు ఊపిరితిత్తులు, శ్వాసకోశ వ్యాధులు వస్తున్నాయని అందువలన ఇక్కడి నుండి డంపింగ్ యార్డ్ తొలగించాలని కోరుతూ ప్రముఖ న్యాయవాది గాదె గీత ఆదివారం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం కు వినతి పత్రం అందజేశారు. ఎమ్మెల్యే వెంటనే స్పందించి తప్పకుండా శివనేనిగూడెం నుండి డంపింగ్ యార్డ్ ను అతి తొందరలో తరలిస్తానని హామీ ఇచ్చారని ఆమె తెలియజేశారు.



## కల్వకుంట్ల గ్రామ అభివృద్ధికి సహకరిస్తా



**మునుగోడు,మేజర్ న్యూస్:** కల్వకుంట్ల గ్రామ అభివృద్ధికి సహకరిస్తానని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిఅన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన కల్వకుంట్ల గ్రామం ఉప సర్పంచ్ బొందు రవి మరియు వార్డు సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారిని శాలువాతో ఘనంగా సన్మానించి, అభినందనలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా గ్రామాభివృద్ధి లక్ష్యంగా పనిచేయాలని సూచించారు.గ్రామానికి అవసరమైన అన్ని మౌలిక వసతులు కల్పన కొరకునా వంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు, కల్వకుంట్ల గ్రామ ఉప సర్పంచ్ బొందు రవి,వార్డు సభ్యులు రావుల తిరుమలేశ్, సింగపంగ ముత్తయ్య, బొందు అండాలు,కట్ట యాదమ్మ పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి సహాయం



మోత్కూర్, మేజర్ న్యూస్‌బీ మోత్కూరు మున్సిపాలిటీ కేంద్రం లో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో నష్టపోయిన శ్రీరామోజీ సత్యనారాయణ కు ఇండియన్ రెడ్ క్రాస్ సంస్థ తోపాటు, పలువురు ఆదివారం సహాయం అందచేశారు.శ్రీరామోజీ సత్యనారాయణ కు చెందిన ఇల్లు ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదంకు గురై ఇంట్లో ఉన్న వస్తువులన్ని కాలిపోగా రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ డాక్టర్ జి లక్ష్మీనర్సింహారెడ్డి వంట సామగ్రి, దుప్పట్లు, 25 కిలోల బియ్యం అందించారు. ఎన్నారై పోచం మధు 5000 రూపాయల ఆర్థిక సహాయం, ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు మొగుళ్ళపల్లి సోమయ్య రూ2000లు అందచేయడంతో పాటు పలువురు ఆర్థిక సహకారాలు అందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొల్లు యాదగిరి, పి స్వామిరాయుడు, పి శ్రీనివాస్ రెడ్డి, కె నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## కొంపల్లిని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా



**మునుగోడు,మేజర్ న్యూస్:** కొంపల్లిని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి హామీ ఇచ్చారు.ఆదివారం మునుగోడు మండలం కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన కొంపల్లి గ్రామపంచాయతీ పాలకవర్గం కొంపల్లి అభివృద్ధి ప్రదాత వెదిరే మెఘా రెడ్డి ఆధ్వర్యంలోమునుగోడు మండల కేంద్రంలోని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారిని శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కొంపల్లి గ్రామ అభివృద్ధికి తన వంతు సహకారాలు అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జీడీమడ్ల నిర్మల దశరథ,ఉప సర్పంచ్ వెదిరే విజేందర్ రెడ్డి,వార్డు సభ్యులు బోయపర్తి ప్రసాద్,జీడిమడ్ల ఇందిరమ్మ,జీడిమడ్ల నరేష్, జిడిమడ్ల మౌనిక, ధాం కేతమ్మ, గోలి పార్వతి, యువ నాయకులు సంకు శంకర్, బాజ మనోజ్, గ్రామస్తులు మొగుదాల శివ, పప్పుల రమణ రెడ్డి,జిడిమడ్ల సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## యరగండ్లపల్లి గ్రామానికి ఎమ్మెల్యే సాయం



**మర్రిగూడ, మేజర్ న్యూస్:** ఇటీవల గ్రామంలో మార్నింగ్ వాక్ నిర్వహించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గ్రామంలో ఉన్న పరిస్థితులను సమీక్షించారు. గ్రామ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు గ్రామ పజలకు నూతనంగా బోర్, గ్రామపంచాయతీకి ప్రత్యేకంగా 80 కెయూ, త్రీ ఫేస్ ట్రాన్స్ఫార్మర్, గ్రామపంచాయతీ బోర్లను ప్రత్యేకంగా మంజూరు చేయించారు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రాందాస్ శ్రీనివాస్, ఎరుగండ్లపల్లి కాంగ్రెస్ పార్టీ కంటెస్టెంట్ సర్పంచ్ పులిమామిడి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో వాటిని స్విచ్ ఆన్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో క్రాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యువత భారీగా హాజరయ్యారు.

# తెలంగాణ మెడికల్ కౌన్సిల్ వైద్య బృందం మెరుపు దాడులు

## మిర్యాలగూడలో నకిలీ వైద్యుల గుట్టురట్టు

**మిర్యాలగూడ మేజర్ న్యూస్:** ఎలాంటి అనుభవం అర్హత లేనప్పటికీ వైద్యులుగా చలామణి అవుతూ ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నారానే సమాచారం మేరకు తెలంగాణ మెడికల్ కౌన్సిల్ వైద్య బృందం నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోనిప్రైవేట్ కంటి ఆసుపత్రులలో మెరుపు దాడులు నిర్వహించి నకిలీ వైద్యులఅక్రమాలపైకొరడాఝుళిపించారు. పూర్తి వివరాలలోకి వెళితే శనివారంమిర్యాలగూడ పట్టణంలో తెలంగాణ మెడికల్ కౌన్సిల్ బృందం ఆకస్మిక తనిఖీలు నిర్వహించడంతో ఇప్పటి వరకు మిర్యాలగూడలో పట్టణంలో గుట్టుచప్పుడు కాకుండా నడుస్తున్న నకిలీ కంటి వైద్యుల బాగోతం బట్టబయలుఅయింది.ఎంబీబీఎస్ మాత్రమే చదివి ఎలాంటి అనుభవం అర్హత లేనప్పటికీ కంటి వైద్య నిపుణులుగా ప్రచారం చేసుకుంటూ ప్రజలఆరోగ్యంతో చెలగాటమాడుతున్న డాక్టర్ ఎం. భరత్ భూషన్, శ్రీ వెంకటేశ్వర కంటి ఆసుపత్రి, డాక్టర్ కె.వెంకటేశ్వర్లు షాలిని కంటి ఆసుపత్రిలో కంటి వైద్యులు లేకుండానే ఆపరేషన్లు నిర్వహిస్తున్నఆప్టోమెట్రీ, ఆఫ్తాల్మాలజీ టెక్నీషియన్ల పై కేసులు నమోదు చేయాలని సిఫార్సు చేయనున్నట్లు అధికారులు తెలిపారు. హైదరాబాద్ తదితర ప్రాంతాలలో నివాసముండే టెక్నీషియన్లద్వారా ఆసుపత్రలు నిర్వహిస్తున్న డాక్టర్ శ్రీకుమార్, డాక్టర్ ప్రభుచైతన్య, డాక్టర్ అమర్, డాక్టర్ బషీర్, డాక్టర్ రామ శేషయ్యలకు నోటీసులు జారీ చేశారు. తెలంగాణ మెడికల్ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ కె.మహేష్ కుమార్, రిజిస్ట్రార్ డాక్టర్ డి. లాలయ్య కుమార్ ఆదేశాల మేరకు మిషన్ మిర్యాలగూడ ఎగైనెస్ట్ క్వాకరీలో కార్యక్రమంలో భాగంగా మెడికల్ కౌన్సిల్ సభ్యులు డాక్టర్ వి.నరేష్ కుమార్, డాక్టర్ కె.రవికుమార్, డాక్టర్ జె.శ్రీకాంత్ వర్మ, విజిలెన్స్ అధికారి ఎం. రాకేష్‌ల బృందం మిర్యాలగూడ పట్టణంలోని పలు కంటి ఆసుపత్రులు, నకిలీ వైద్యులు, ఆర్ఎంపిలు నిర్వహిస్తున్న ఆస్పత్రులపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో 8 కేంద్రాలను పరిశీలించగా, ఏ ఒక్క కంటి ఆసుపత్రిలో అనుభవం అర్హత గల కంటి వైద్య నిపుణులు లేకపోవడం గుర్తించిన అధికారులు విస్తుపోయారు. డిస్ట్రిక్ట్ రిజిస్ట్రేషన్ అథారిటీ నుండి కంటి వైద్య నిపుణుల పేర్లతో అనుమతులు పొందినప్పటికీ వాస్తవానికి అప్తాల్మాలజీ ,ఆప్టోమెట్రీటెక్నీషియన్ల తోనే ఆసుపత్రులు నిర్వహిస్తూ, వైద్యులులేకుండానే అర్హతకు మించి మందులు ఇస్తూ పరీక్షలు నిర్వహిస్తున్నారు , కొన్నిచోట్ల ఆపరేషన్ లను సైతం నిర్వహిస్తూ ప్రజలను మోసం చేస్తున్నట్లు తేలింది.అనుమతులు పొందిన కంటి వైద్యులు మాత్రం హైదరాబాద్, ఇతర నగరాలలో ప్రాక్టీస్ చేస్తున్నట్లు తనిఖీలో గుర్తించారు. శ్రీవెంకటేశ్వర కంటి ఆసుపత్రి, షాలిని కంటి ఆసుపత్రులలో ఎక్కడ లేనటు వంటి ఘోరమైన పరిస్థితి ఎంబీబీఎస్ మాత్రమే చదివిన ఎం.భరత్ భూషన్, కె. వెంకటేశ్వర్లు తాము ఎంఎస్ (ఆఫ్తాల్మాలజీ) చేసినట్లు తప్పుడు వివరాలు ప్రదర్శించి, కంటి వైద్య నిపుణులుగా ప్రచారం చేసుకుంటూ, వీరి స్థానంలో కేవలం టెక్నీషియన్లతోనే ఆసుపత్రులు నిర్వహిస్తున్నట్లు గుర్తించారు.




అదేవిధంగా కోమల మెడికల్ అండ్ జనర ల్ స్టోర్ నిర్వాహకుడు ఎ.కోటేశ్వర్ రావు ఎటువంటి అర్హతలులేకుండానే తన ఫస్ట్ ఎయిడ్ సెంటర్‌లో బెడ్ లు ఏర్పాటుచేసి,ఇష్టానుసారంగాయాంటి బయోటిక్స్, స్టెరాయిడ్ ఇంజెక్షన్లు ఇస్తూ ప్రజారోగ్యంతో చెలగాటం ఆడుతున్నట్లు తేలిందన్నారు. మిర్యాలగూడ పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర (ఎస్వీ) కంటి హాస్పిటల్, శ్రీ మహాలక్ష్మి కంటి హాస్పిటల్, అన్నపూర్ణ నేత్రాలయం?యశస్వి కంటి హాస్పిటల్,షాలిని ఐ క్లినిక్,రఫా విజన్ కేర్ సెంటర్,శివసాయి కంటి హాస్పిటల్ లలో తనిఖీలు నిర్వహించిఅర్హతకు మించి వైద్యం నిర్వహిస్తున్న టెక్నీషియన్లు నాగేష్, వాల్కె శ్రీను, నాగరాజు, శివ కోటేశ్వర్ రావు, వెంకటేష్, వికాస్ కుమార్, నకిలీ వైద్యుడు, ఆర్ఎంపి ఎ. కోటేశ్వర్ రావులపై ఎన్ఎంసి, టీఎంపిఆర్ చట్టాల ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేయనున్నట్లు తనిఖీ బృందం సభ్యులు తెలిపారు. అదేవిధంగా కంటి వైద్య నిపుణులు డాక్టర్ శ్రీకుమార్, డాక్టర్ ప్రభు చైతన్య, డాక్టర్ బషీర్, డాక్టర్ అమర్ లకు మెడికల్ కౌన్సిల్ నుండి నోటీసులు జారీ చేయనున్నట్లు తెలిపారు. నకిలీ కంటి వైద్య నిపుణులు డాక్టర్ ఎం.భరత్ భూషన్, డాక్టర్ కె.వెంకటేశ్వరులకు షోకాజ్ నోటీసులు జారీ చేసి, మెడికల్ ఎథిక్స్ అండ్ మాల్‌ప్రాక్టీసెస్ కమిటీ ముందు విచారణ నిర్వహించి, సంతృప్తికర సమాధానం రాకపోతే అవసరమైతే ఇరువురి ఎంబీబీఎస్ డిగ్రీ లైసెన్సులను సస్పెండ్ చేస్తామని ,కంటి ఆసుపత్రుల అవకతవకలపై తగుచర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కి సిఫార్సు చేస్తామని టీజీఎంసీ పబ్లిక్ రిలేషన్స్ కమిటీ చైర్మన్ డా వి. నరేష్ కుమార్ తెలిపారు.ప్రజారోగ్య పరిరక్షణ దృష్ట్యా నకిలీ వైద్యులపై నిరంతర తనిఖీలు కొనసాగుతాయని, అర్హతకు మించి వైద్యం చేయడం, ఇంజెక్షన్లు ఇవ్వడం, ఆపరేషన్లు నిర్వహించడం, లింగ నిర్ధారణ, అక్రమ గర్భస్రావాలు చేసే నకిలీ వైద్యులపై కఠిన చర్యలు తప్పవని సభ్యులు డాక్టర్ కె.రవికుమార్, డాక్టర్ జె. శ్రీకాంత్ స్పష్టం చేశారు.తనిఖీలకు సహకరించి పోలీసులతో రక్షణ కల్పించిన మిర్యాలగూడ డిఎస్ పి కె. రాజశేఖర్ రాజు, లతోపాటు పోలీస్ అధికారులకు కలిసి బృందం సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## మండల అధ్యక్షునిగా మునుగోటి అంజయ్య



**భూదాన్ పోచంపల్లి, మేజర్ న్యూస్:** భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్ యుటి ఎఫ్ )పోచంపల్లి మండల నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడుగా మునుగోటి అంజయ్య, ప్రధాన కార్య దర్శి గా ఉమ్మెంతల అనురాద్ కుమార్, ఉపాధ్యక్షులు కె .మనోహర్, కె .సంధ్యారాణి, కోశాది, కారి ఎం .లక్ష్మారెడ్డి,ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ కన్వీనర్ ఎస్. వెంకటేశ్వర్లు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా అధ్యక్షుడు మునుగోటి అంజియ్య మాట్లాడుతూ పెండింగ్ డి ఎ లు విడుదల చేయాలని, పి అర్ సి అమలు పరచాలని, సిపిఎస్ ను రద్దు చేయాలని, ఎస్ జి టి సమస్యలు, మోడల్ స్కూల్ సమస్యలు, ఏజీవీబీ గురుకుల సమస్యలు పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. తన ఎన్నికకు సహకరించిన వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## సర్పంచ్‌ను సన్మానించిన ఎమ్మెల్యే



**మర్రిగూడ, మేజర్ న్యూస్:** రాజుపేటతండా గ్రామపంచాయతీకి సంబంధించి సర్పంచ్ ఎన్నికల్లో హ్యాట్రిక్ రికార్డ్ సాధించిన సర్పంచ్ కోడాల వెంకట్ రెడ్డి ఆదివారం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఎమ్మెల్యే ని సర్పంచ్ కోడాల వెంకట్ రెడ్డి బ్రదర్స్ శాలువాతో ఘనంగా సన్మానించి పుష్పగుచ్ఛం అందజేశారు. నలుగురు అభ్యర్థులు పోటాపోటీగా సాగిన ఎన్నికల్లో హ్యాట్రిక్ రికార్డు నమోదు చేసుకున్న సర్పంచ్ వెంకట్ రెడ్డిని ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి శాలువాతో ఘనంగా సత్కరించారు. గ్రామంలో అభివృద్ధికి పరుగులు తీసే విధంగా కృషి చేయాలని ఎమ్మెల్యే ఆకాంక్షించినట్లు సర్పంచ్ వెంకటరెడ్డి ఒక ప్రకటనతో తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బిచ్చ నాయక్, మండల యూత్ అధ్యక్షుడు కోడాల అల్వాల్ రెడ్డి, తదితర నాయకులు ఉన్నారు.

## విజ్ఞాన్స్ యూనివర్సిటీలో రక్తదాన శిబిరం




**భూదాన్ పోచంపల్లి, మేజర్ న్యూస్:** భూదాన్ పోచంపల్లి మండల పరిధిలోని దేశ్‌ముఖి గ్రామంలోని విజ్ఞాన్స్ యూనివర్సిటీలో ఎన్ఎస్ఎస్ అండ్ ఎస్ఏసీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఎన్టీఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ మరియు ఎన్టీఆర్ బ్లడ్ బ్యాంక్‌ల సహకారంతో నిర్వహించిన ఈ శిబిరానికి విద్యార్థుల నుంచి విశేష స్పందన లభించింది. సుమారు 120 మందికి పైగా విద్యార్థులు, అధ్యాపకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేశారు. అనంతరం రక్తదానం చేసిన వారికి ప్రశంసా పత్రాలతో పాటు జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ వైవీ దాసేశ్వర రావు మాట్లాడుతూ.. మానవత్వమే మతం కావాలని, ఆపదలో ఉన్న వారికి ప్రాణదానం చేయడం కంటే మించిన సేవ లేదని అన్నారు. ప్రమాదాలు, అత్యవసర పరిస్థితుల్లో రక్తం కావాల్సిన వారికి ప్రతి ఒక్కరూ ముందుకొచ్చి రక్తదానం చేయాలన్నారు. రక్తదానంపై యువత మూఢనమ్మకాలను విడనాడి దానం చేయాలన్నారు. అన్ని దానములలోకెల్లా రక్తదానము మిన్న అని రక్తదానం ప్రాణదానముతో సమానమని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా విభాగాల డీన్లు, డైరెక్టర్లు, అధిపతులు, సిబ్బంది, విద్యార్థులు మరియు ఎన్టీఆర్ ఛారిటబుల్ ట్రస్ట్, ఎన్టీఆర్ బ్లడ్ బ్యాంక్‌ల సిబ్బంది పాల్గొన్నారు.

## రాఘవాపూర్ గ్రామంలో విజయోత్సవ ర్యాలీ



**బీబీనగర్,మేజర్,న్యూస్:** గ్రామపంచాయతీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ గా గెలిచిన సిద్దగోని శ్రీకాంత్ గౌడ్, పాలకవర్గ సభ్యులు ఆదివారం మండలం లోని రాఘవపూర్గ్రామంలో ఘనంగా విజయోత్సరాలీని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొట్టోల్ల శ్యామ్ గౌడ్ దంపతులు ముఖ్యఅతిథిగా పాల్గొని నూతన పాలకవర్గాని శాలువ, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూకాంగ్రెస్ పార్టీపై నమ్మకంతో ఓటు వేసి గెపించిన రాఘవాపూర్ గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలియచేశారు. ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దటానికి కృషి చేస్తాను అని అన్నారు.ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ సిలివేరు కవిత మహేష్,వార్డ్ సభ్యులు తోరుపునూరి రవి గౌడ్,న్యాలపట్ల అజయ్ గౌడ్,రత్నని పూర్ణిమ కుమార్,కొమ్ము మంగమ్మ ,మాజీ సర్పంచ్ రత్నని స్వప్న కృష్ణ ,మాజీ ఉపసర్పంచ్ అంబటి మంగమ్మ చంద్రయ్య , కాంగ్రెస్ పార్టీ యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**బీబీనగర్,మేజర్ న్యూస్:** మండలంలోని రామునిగుండ్ల తండా పరిధిలో కోక్యా తండాలో మృతి చెందిన నిరుపేద రైతు జరుప్ల బిచ్యా కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి మానవతా దృక్పథంతో 10,000 రూపాయల ఆర్థిక సహాయం ఆదివారం రామునిగుండ్ల తండా సర్పంచ్ బానోతు గోపీ నాయక్ చేతుల మీదగా మృతుని కుటుంబ సభ్యులకు అందచేశారు , ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బానోతు ఉమ్లా నాయక్,బానోతు బాలాజీ నాయక్,వార్డు సభ్యులు ధరావత్ రాజు నాయక్,జరుప్ల లింగా నాయక్,బానోతు బుజ్జి నాయక్,భూక్యా సుధాకర్ నాయక్,బానోతు జగ్గు నాయక్,గ్రామస్థులు భీమా నాయక్,సలియా నాయక్, చంద్యా నాయక్,ధన నాయక్ పాల్గొన్నారు.

## మాంద్ర ఉప సర్పంచ్ గా మేడి సునీత



నార్కట్ పల్లి, మేజర్స్ న్యూస్ : ఈనెల 11న జరిగిన స్థానిక ఎన్నికల్లో ఉప సర్పంచ్ గా మేడి సునీత ( రవి), సమీప అభ్యర్థి మేడి సంతోష, పారిజాతలపై 10ఓట్ల మెజారిటీతో విజయం సాధించి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గ్రామంలో నెలకొని ఉన్న వార్డు పారిశుధ్యం, వంటి సమస్యలపై పోరాడుతానని హామీ ఇచ్చారు.

# పత్తి రైతుల స్లాట్ బుకింగ్ సంక్షోభం

### జనవరి 9 వరకు స్లాట్లు ఇప్పటికే ఫుల్
### నిజమైన రైతులకు అవకాశం లేక ఆందోళన
### వెంటనే స్లాట్‌లు రీ-ఓపెన్ చేయాలని డిమాండ్



**చింతలపాలెం మేజర్ న్యూస్:** చింతలపాలెం మండలం సహా సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా పత్తి రైతులు తీవ్ర ఆందోళన, అయోమయ పరిస్థితుల్లో ఉన్నారు. సీసీఐ ( ఆధ్వర్యంలో జరుగుతున్న పత్తి కొనుగోళ్లలో స్లాట్ బుకింగ్ వ్యవస్థ రైతులకు అన్యాయం చేసే విధంగా మారిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైతుల సమాచారం ప్రకారం జనవరి 9వ తేదీ వరకు ఉన్న అన్ని స్లాట్లు ఇప్పటికే పూర్తిగా బుక్ అయ్యాయి. అయితే, వాతావరణ పరిస్థితులు, తేమ సమస్యలు, రవాణా ఇబ్బందులు, కార్మికుల కొరత వంటి కారణాల వల్ల నిజమైన రైతులలో చాలా మంది ఇప్పటికీ తమ పత్తిని అమ్ముకునే పరిస్థితిలో లేరని వారు చెబుతున్నారు.ఈ నేపథ్యంలో స్లాట్లు పూర్తిగా ఫుల్ కావడం వల్ల,నిజంగా పత్తి పండించిన రైతులు స్లాట్ లేక అమ్ముకోలేని పరిస్థితి,ఆలస్యమైతే ధర తగ్గిపోతుందనే భయం,ప్రైవేట్ వ్యాపారులకు తక్కువ ధరకు అమ్ముకోవాల్సిన పరిస్థితి తప్పదని రైతులు వాపోతున్నారు.ఇప్పటికే పెట్టుబడులు, అప్పులు, వడ్డీలు భరించలేని స్థితిలో ఉన్న రైతులకు ఇది మరో పెద్ద దెబ్బగా మారిందని రైతు సంఘాలు పేర్కొంటున్నాయి."స్లాట్లు ఉన్నాయంటే రైతులకు అమ్మే అవకాశం ఉండాలి. కానీ ఇప్పుడు స్లాట్లు ఉన్నాయి కానీ రైతుల వద్ద అవకాశం లేదు" అని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.సీసీఐ బయ్యర్ ను సంప్రదించగా,"సంక్రాంతి తర్వాత స్లాట్‌లు మళ్లీ ఓపెన్ అయ్యే అవకాశం ఉంది. లేదంటే పూర్తిగా క్లోజ్ చేసే పరిస్థితి కూడా రావచ్చు" అనే అనిశ్చిత సమాధానం ఇవ్వడంతో రైతుల్లో భయం మరింత పెరిగింది.స్పష్టమైన ఆదేశాలు, అధికారిక ప్రకటన లేకుండా ఇలాంటి సమాధానాలు ఇవ్వడం వల్ల రైతులుమానసిక ఒత్తిడికి గురవుతున్నారని, ఇది న్యాయసమ్మతం కాదని రైతులు అంటున్నారు.రైతులు, రైతు సంఘాలు ఇప్పటికైనా ఇప్పటికే బుక్ అయిన స్లాట్లతో పాటు అదనంగా స్లాట్‌లు రీ-ఓపెన్ చేయాలని,నిజమైన రైతులకు మాత్రమే ప్రాధాన్యం ఇచ్చే విధంగా స్లాట్ కేటాయింపులు చేయాలని,సంక్రాంతి తర్వాత కూడా పత్తి కొనుగోళ్లు నిరంతరంగా కొనసాగు తాయని అధికారిక ప్రకటన ఇవ్వాలనిజిల్లా అధికారులు, వ్యవసాయ శాఖ, మార్కెటింగ్ శాఖ, సీసీఐ ఉన్నతాధికారులను డిమాండ్ చేస్తున్నారు.లేకపోతే రైతులు ఐక్యంగా ఉద్యమ బాట పట్టే పరిస్థితి తప్పదని రైతు సంఘాలు హెచ్చరిస్తున్నాయి.

## బొడ్డుపల్లి శేఖర్‌కు పరామర్శ



**దేవరకొండ, మేజర్ న్యూస్:** దేవరకొండ మండలం తూర్పుపల్లి గ్రామ మాజీ ఉప సర్పంచ్ బొడ్డుపల్లి శేఖర్ ఇటీవల అనారోగ్యంతో చికిత్స పొంది ఇంటి వద్ద ఉన్న బొడ్డుపల్లి శేఖర్ ని ఆదివారం దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పరామర్శించారు. ఆయన వెంట నాగవరం మహేష్,జెల్ల రేణు గౌడ్,బొడ్డుపల్లి విక్రమ్ తదితరులు ఉన్నారు.

## శంకర్ మృతి కుటుంబానికి తీరని లోటు



**పెన్ పహాడ్, మేజర్ న్యూస్:** ఒగ్గ శంకర్ మృతి కుటుంబానికి తీరనిలోటని కాంగ్రెస్‌పార్టీ మండలఅధ్యక్షులు తూముల సురేష్ రావు అన్నారు. ఆదివారం మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీని యర్ నాయకుడు ఒగ్గ శంకర్ అనారో గ్యంతో మృతిచెందగా ఆయన మృతదే హానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శంకర్ పంచాయతీ ఎన్నికల్లో అభ్యర్థి గెలుపు కోసం అహర్నిశలు కృషి చేశారని, ఆయన కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఒగ్గ రవి, మండల ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు ఒగ్గ సోమన్న, వార్డు సభ్యులు ఒగ్గ వీరయ్య, నాయకులు చనగాని రాంబాబు, షేక్ సైదులు, నందిపాటి పెరమయ్య, గద్దల వెంకటేశ్వర్లు, మున్న కొమ్ములయ్య, కత్తి రవీందర్, ఆరె ప్రభాకర్, మామిడి శ్రవణ్, కొండేటి గోపి, ఒగ్గ వెంకన్న, రవి, శ్రీకాంత్, తదితరు పాల్గొన్నారు.

# నూతన సర్పంచులు అందర్నీ కలుపుకోవాలి

### గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవాలి
### మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



**మునుగోడు,మేజర్ న్యూస్:** అందర్నీ కలుపుకుంటూ సర్పంచ్ గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవాలనీ మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నూతన సర్పంచ్ లకు పిలుపు నిచ్చారు.ఆదివారం మండల కేంద్రంలోని క్యాంప్ కార్యాలయంలో మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా మొదటి విడత, మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన నూతనసర్పంచులు,ఉప సర్పంచ్ లు వార్డ్ మెంబర్లను సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భం గా నల్గొండ జిల్లా పరిధిలోని మునుగోడు, ఘట్టుప్పల్, చండూరు, నాంపల్లి, మర్రిగూడ మండలాల నూతన సర్పంచులు, యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలో నినారాయణ పూర్, చౌటుప్పల్ మండలాల గెలిచిన గ్రామ సర్పంచులను, ఉప సర్పంచ్‌లను వార్డ్ సభ్యులను ప్రతిఒక్కరికి శాలువాలు కప్పి సన్మానించి అభినం దనలు తెలిపారు.అనంతరం ఆయన మాట్లాడుతూ సర్పంచి పదవి అనేది గ్రామానికి చుక్కాని లాంటిదని, తారతమ్య భేదాలు లేకుండా ప్రతి ఒక్కరిని కలుపుకుంటూ గ్రామ అభివృద్ధికి గెలిచిన సర్పంచులు వార్డ్ మెంబర్లు తోడ్పడాలని సూచించారు. ఎన్నికల వరకే పార్టీలు అని ఎన్నికల్లో గెలిచిన తర్వాత పార్టీలకతీతంగా నిరుపేదలకు అండగా నిలవాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించాలని కోరారు. గ్రామ ప్రథమ పౌరుడిగా, పౌరురాలిగా ప్రతి ఒక్కరికి కష్టసుఖాలలో అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో చండూరు మార్కెట్ కమి టీ చైర్మన్ దోటి నారాయణ,చండూరు మార్కెట్ డైరెక్టర్ కుంభం చెన్నారెడ్డి, వెదిరే పూలమ్మ ఫౌండేషన్ చైర్మన్ వెదిరే మేఘారెడ్డి,ఆయా గ్రామాల సర్పంచ్ లు ,ఉప సర్పంచ్ లు, అన్ని మండలాల ముఖ్య నాయకులు, ఆయా గ్రామాల ముఖ్య కార్యకర్తలతో పాటు నూతనంగా వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

## సంతాపం తెలిపిన మాజీ జడ్పీటీసీ



**సూర్యాపేట రూరల్, మేజర్ న్యూస్ :** సూర్యాపేట మండల పరిధిలోని యండ్లపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాజీ ఎంపీటీసీ కుంట్ల అనంత రెడ్డి మాతృమూర్తి కుంట్ల జయమ్మ రాత్రి అనా రోగ్యం చేత మృతి చెందినది. వారి కుటుంబానికి సంతాపం తెలియజేసిన మాజీ జడ్పీటీసీ జీడి భిక్షం. టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు వంగాల శ్రీ నివాస రెడ్డి గ్రామ మాజీ సర్పంచ్ కుంట్ల సుదర్శన్ రెడ్డి మండల నాయకులు పంతంగి శ్రీనివాస్ యానాల రామిరెడ్డి మారం రామిరెడ్డి పబ్బలి నాగరాజు బుడిగె నవీన్ కుంట్ల భీష్మ రెడ్డి పాల్గొన్నారు.

# ఆర్ఎంపి, పిఎంపి వైద్యులపై టీజీఎంసీ దాడులు ఆపాలి



**మిర్యాలగూడ, మేజర్ న్యూస్:**
మారుమూల ప్రాంతాలైన తండాలు, మురికివాడలు , గూడాలు గ్రామీణ ప్రాంతాలలో పేద ప్రజలకు 24 గంట లు అందుబాటులో ఉంటూప్రాథమిక వైద్యసేవలుఅందిస్తున్న ఆర్ఎంపి పిఎంపీ లపై, టీజీఎంసీ సభ్యులు చేస్తున్న దాడులను అరికట్టాలని స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ని కలిసి ఆర్ఎంపి పిఎంపి వైద్యుల సంఘం నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మునీర్ అహ్మద్ షరీఫ్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు ప్రాథమిక వైద్యం అందే విధంగా గ్రామీణ వైద్యులకు ఫస్ట్ ఎయిడ్ చేసే వెసులుబాటు కల్పించాలని కోరారు. గ్రామీణ వైద్యులు ప్రజలు డబ్బులు ఇచ్చిన ఇయ్యకున్నా, రాత్రి అనకా పగలనకా అందుబాటులో ఉంటూ అవసరమైన ప్రాథమిక వైద్యసేవలు అందిస్తున్నామన్నారు. గ్రామీణ వైద్యులు గుర్తింపు పొందిన వైద్యుల వద్ద కాంపౌండర్లుగా ఐదు ఆరు ఏళ్ల కు పైగా శిక్షణపొందిప్రభుత్వగుర్తింపు పొందిన డాక్టర్ రాసిన మందులను ఇంజక్షన్ లను ఇస్తూ జీవనోపాధి కొనసాగిస్తున్నరన్నారు. గ్రామీణ వైద్యులకు ప్రాథమిక వైద్యం చేసే వెసులుబాటు కల్పించాలని ఎమ్మెల్యేను వేడుకోడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో రూరల్ మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులుదొరేపల్లి మల్సూర్ , ప్రధాన కార్యదర్శి ఎండి జానిమియా, కోశాధికారి పగిడిమర్రి గోవర్ధనచారి, ఎర్రగడ్డ శ్రీనివాస్ బాబు,డివిజన్ అధ్యక్షులు రవీందర్ కార్యదర్శి కోటాచారి, సుశృత గ్రామీణ వైద్యుల సంఘం మిర్యాలగూడ డివిజన్ అధ్యక్షులు షేక్ హుస్సేన్, డివిజన్,కార్యదర్శి ఉబ్బని రవి,మండల అధ్యక్షులు బందనకంటి ద్రోణాచారి, మాజీ జిల్లా ఉపాధ్యక్షుడు వెంకన్న మండల కార్యదర్శి లక్ష్మణ్, రాష్ట్ర ఈసీ మెంబర్ ధర్మాచారి, చిన్నం రమేష్, వేణు, జానకిరాము, పులి లింగయ్య, రాము, గౌస్ పాషా, రమేష్ లతో పాటు ఆర్ఎంపీ, పిఎంపి లు పాల్గొన్నారు.

## స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



**మర్రిగూడ, మేజర్ న్యూస్:** మండలంలోని అజిలాపురం గ్రామానికి చెందిన మాధగోని వెంకటేష్ గౌడ్ ఇటీవల కరెంట్ షాక్ తగిలి మృత్యువాత పడ్డారు. విషయం తెలుసుకున్న మృతుడి బాల్య స్నేహితులు 2001-2002 బ్యాచ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎరగండ్లపల్లి పూర్వ విద్యార్థులు స్నేహితుని కుటుంబాన్ని ఆదుకోవాలని 74 వేల రూపాయలు స్నేహితుడి కుటుంబానికి అందజేసి తమ స్నేహ బంధాన్ని చాటుకున్నారు. భవిష్యత్తులో స్నేహితుని కుటుంబానికి అండగా ఉంటామని వారు ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ రజాక్, ఉప్పునూతల కృష్ణయ్య, రొక్కం మసూదన్ రెడ్డి, వెంకట్ బాబు, పాండురంగారెడ్డి, సిద్ధపురం జంగయ్య, వల్లముల శ్రీను, నారోజు రామాచారి, రమేష్,శ్రీను,కొండల్, తదితరులు పాల్గొన్నారు.

# భక్తులకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించాలి

## ఆలయ ఈవో వెంకటరావు



**యాదగిరి కొండ, మేజర్ న్యూస్:** ఆదివారం రోజు శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం, యాదగిరిగుట్ట నందు కార్యనిర్వహణాధికారి ఎస్. వెంకటరావు వైదిక కమిటీ, వివిధ విభాగాల అధికారులతో సమగ్ర సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో దేవస్థాన పరిపాలన, ఆధ్యాత్మిక కార్యక్రమాలు, భక్తులకు మరింత మెరుగైన సౌకర్యాల కల్పన వంటి అంశాలపై విస్త ృతంగా చర్చించి, అనేక కీలక నిర?యాలు తీసుకున్నారు. అన్ని కార్యక్రమాలు సక్రమమైన ప్రణాళికతో, విభాగాల మధ్య సమన్వయంతో, నిరీ?త కాలవ్యవధిలో అమలు చేయాలని కార్యనిర్వహణాధికారి స్పష్టంగా ఆదేశించారు. ఇట్టి సమావేశంలో ఉపకార్యనిర్వహణాధికారి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, ఇరువురు ప్రదాన అర్చకులు, వేద పండితులు, ప్రదాన పురోహితులు, శివాలయం ప్రదాన అర్చకులు, సహాయ కార్యనిర్వహణాధికారులు, పర్యవేక్షకులు, అసిస్టెంట్ ఇంజనీర్లు, సిబ్బంది పాల్గొనారు. భక్తులకు మరింత ఆధ్యాత్మిక అనుభూతిని అందించేందుకు నూతన సేవలను ఆమోదించడం జరిగింది: రాబోయే వైకుంఠ ఏకాదశి పర్వదిన ఏర్పాట్లపై కూడా సమావేశంలో సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. విభాగాల వారీగా చేపట్టవలసిన పనులను చర్చించి, అవసరమైన సూచనలు అందిస్తూ, భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా కార్యక్రమం సజావుగా నిర్వహించేందుకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అదేవిధంగా, కొత్తగా ప్రవేశపెట్టిన సేవలు మరియు వైకుంఠ ఏకాదశి ఉత్సవాలకు అవసరమైన మౌలిక సదుపాయాల పనులను నిరీ?త కాలవ్యవధిలో పూర్తిచేయాలని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కి, సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అలాగే భక్తుల సౌకర్యాన్ని ద ృష్టిలో ఉంచుకుని, గిరి ప్రదక్షిణ ప్రారంభ స్థలంలో శ్రీ నరసింహ స్వామి వారి విగ్రహాన్ని ఏర్పాటు చేయుటకు వైదిక కమిటీ సూచనల మేరకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. విభాగాల వారిగా ఈ సమావేశంలో దేవస్థానానికి సంబంధించిన వివిధ ఆదాయ శీర్షికలపై, ముఖ్యంగా అద్దెలు, లీజులు తదితర ఆదాయ వనరులపై సవివరంగా సమీక్ష నిర్వహించారు. అలాగే ప్రతి విభాగానికి సంబంధించిన పెండింగ్ అంశాలను పరిశీలించి, ఆదాయంలో పెరుగుదల, తగ్గుదలకు గల కారణాలపై విస్తృతంగా చర్చించారు. దేవస్థాన ఆదాయం మరింత పెరిగే విధంగా సహాయ కార్యనిర్వాహణాధికారులు, సూపరింటెండెంట్లు అందరూ ఆదాయ అంశాలపై ప్రత్యేక ద ృష్టి సారించాలని, క్రమం తప్పకుండా పర్యవేక్షణ చేపట్టి అవసరమైన చర్యలు తీసుకోవాలని కార్యనిర్వాహణాధికారి ఆదేశించారు. భక్తుల సౌకర్యార్థం దేవస్థాన ప్రాంగణంలో ఈవీ (ఎలక్ట్రిక్ వాహన) ఛార్జింగ్ స్టేషన్ ఏర్పాటు చేయుటకు తగు చర్యలు గైకొనుటకు సంబంధిత అధికారులను ఆదేశించారు.దేవస్థాన సంప్రదాయాలను కాపాడుతూ, పారదర్శకతను నిలుపుతూ, భక్తులకు సౌకర్యవంతమైన, ఆధ్యాత్మికంగా త ృప్తికరమైన అనుభూతిని అందించేందుకు అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని శ్రీయుత కార్యనిర్వహణాధికారి ఎస్. వెంకట రావు మరోసారి స్పష్టం చేశారు.

## న్యాయ ఫలాలు బాధితులకు అందేలా చూడాలి



**హుజూర్ నగర్ టౌన్, మేజర్ న్యూస్:** న్యాయాన్ని కోరుకుంటూ కోర్టులను ఆశ్రయించిన బాధితులకు తక్షణ న్యాయ సహాయం అందే విధంగా న్యాయవాదులు క ృషి చేయాలని హుజూర్ నగర్ రెండవ అదనపు జిల్లా న్యాయమూర్తి రాధాక ృష? చౌహన్ న్యాయవాదులను కోరారు. ఆదివారం స్థానిక జిల్లా కోర్టు హాల్ నందు జరిగిన వీడ్కోలు సమావేశంలో ఆయన న్యాయవాదులను ఉద్దేశించి మాట్లాడారు. యువ న్యాయవాదులు అనునిత్యం అధునాతన న్యాయ గ్రంథాలను, న్యాయ శాస్త్రాలను, ఉన్నత న్యాయస్థానాలు వెలువరించే తీర్పులను నిరంతరం చదువుతూ న్యాయ విజ్ఞానం పెంపొందించుకోవాలని సూచించారు. హుజూర్ నగర్ కోర్టులో తను అతి కొద్ది కాలం పాటే పని చేసిన ప్పటికీ న్యాయవాదులు నాకు సహకరించిన తీరు ఈ ప్రాంత వాతావరణం ఎన్నటికీ మర్చిపోలేను అన్నారు. ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్, అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఆయేషా సరీనా లు మాట్లాడుతూ తమకు ఉద్యోగ పరంగా ఏదైనా సందేహం ఏర్పడినప్పుడు అదనపు జిల్లా న్యాయమూర్తి చేత నివ ృత్తి చేసుకునే వారమని ఉద్యోగ పరంగా వారు మాకు అనేక రకాలుగా సహకరించినందుకు ఆయనకు ధన్యవాదాలు తెలిపారు. పలువురు సీనియర్, జూనియర్ న్యాయవాదులు మాట్లాడుతూ జిల్లా న్యాయమూర్తి కొద్ది కాలం పాటే ఇక్కడ పనిచేసినప్పటికీ తమలో ఒకడిగా మిళితమై పోయారని ప్రస్తుతం అతనిని వదిలి పెట్టుకోవడం తమకు ఇబ్బందిగా మారిందన్నారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తిగా త్వరలోనే పదోన్నతి పొంది తిరిగి తమ జిల్లాకు రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధికార ప్రతినిధి కాల్వ శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి చనగాని యాదగిరి, ఉపాధ్యక్షులు జక్కుల నాగేశ్వరరావు, న్యాయవాదులు రవికుమార్, ధూళిపాల శ్రీనివాసరావు, నాగేష్ రాథోడ్, శ్రీవల్లి, కొట్టు సురేష్, శ్రీను నాయక్, వెంకటేష్ నాయక్, శంకర్ నాయక్, చక్రాల వెంకటేశ్వర్లు, మామిడి వెంకయ్య, మద్దుల నాగేశ్వరరావు, రామినేని వెంకటేష్, పిన్నపురెడ్డి వెంకటరెడ్డి, రమణారెడ్డి, ఎమ్మెస్ రాఘవరావు, ఏజీపీలు రేణుకా దేవి, సురేష్ కుమార్, దీపిక, సంధ్య, కుక్కడపు నరసింహారావు, ఒట్టికూటి అంజయ్య, అడవి రాముడు, బుడగ నరేష్, సైదా హుస్సేన్, చిట్టి పోతుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో నిరసన

నార్కట్ పల్లి, మేజర్ న్యూస్: బంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుతున్న ఆకృత్యాలకు నిరసనగా నార్కట్ పల్లి లో బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు మేడబోయిన శ్రీనివాస్ గారి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. హిందువులపై చేసే మారణ హెూమాలు ఇకనైనా మానుకోవాలని హెచ్చరించారు. బంగ్లాదేశ్ జెండాని చెప్పుతో కొట్టి కాళ్లతో తొక్కుతూ నిరసన తెలియజేయడం జరిగింది. మనం ఇలాగే మౌనంగా ఉంటేరేపు కచ్చితంగా మీ వంతు వస్తుంది.మతోన్మాదానికి దేశ సరిహద్దులు లేవు,ఈరోజు మీ మౌనమే, రేపు వారికి బలం అని బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు మెడబోయిన శ్రీనివాస్ అన్నారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బిల్లకంటి శ్రీకాంత్ 1వవార్డు సభ్యుడు వడ్డేబోయిన రామలింగం, సీనియర్ నాయకులు పాల్వాయి భాస్కరరావు, పాలకూరి రమేష్, కొప్పు శ్రీకాంత్, కొత్త మహేష్, పామన గుండ్ల శివ, పల్లెర్ల నాగరాజు, వాల్మీకి విక్రం, దినేష్, శివ కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిజెపి వార్డు సభ్యులకు సన్మానం

మిర్యాలగూడ, మేజర్ న్యూస్: మాడ్గులపల్లి మండలంలో బిజెపి అభ్యర్థులుగా పోటీ చేసి గెలుపొందిన వార్డు సభ్యులకు ఆదివారం బిజెపిమండల అధ్యక్షుడు ఇటికల జాన్ రెడ్డి ఆధ్వర్యంలో సన్మానించారు.ముఖ్య అతిథులుగా హాజరైన బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు సజ్జల నాగిరెడ్డి జిల్లా కోశాధికారి కన్మంత రెడ్డి హనుమంత రెడ్డి లు వార్డు సభ్యులుగా ఎన్నికైన మర్రి కలమ్మ, ఎలుగూరి కోటేష్, గోగుల మౌనిక, తవిటి సరిత, ఎం శివాని, కోల శ్రీకాంత్, పోరెడ్డి భగవంత్ రెడ్డి, లకు శాలువా కప్పి సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యుడు బొమ్మకంటి నరసింహ, బీజేవైఎం జిల్లా నాయ కులు కడియం సైదులు, మండల నాయకులు పల్నాటి రాం రెడ్డి ,పోరెడ్డి సత్యనారాయణ రెడ్డి,గుడుగుంట్ల శ్రీనివాస్ రెడ్డి,సోషల్ మీడియా కన్వీనర్ దారమల్ల నాగరాజు, ఆకిటి గిరి, నక్క ప్రశాంత్, మర్రి నాగరాజు, సందీప్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 'అంతర్జాతీయ ధ్యాన దినోత్సవం

కోదాడ, మేజర్ న్యూస్: ప్రపంచవ్యాప్తంగా శాంతి సౌభ్రాత ృత్వాలు వెల్లివిరియాలంటే ధ్యానం ఒక్కటే మార్గమని శ్రీరామచంద్ర మిషన్ ప్రతినిధులు అన్నారు. ఆదివారం అంతర్జాతీయ ధ్యాన దినోత్సవం సందఠరేగా కోదాడలోని మేళ్లచెరువు కాశీనాథం ఫంక్షన్ హాల్లో ఆదివారం వందలాదిమందితో సామూహిక ధ్యానం నిర్వహించారు. ఈ సందఠరేగా జోనల్ కోఆర్డినేటర్ వరప్రసాద్ మాట్లాడుతూ, ప్రపంచ శాంతికి, దయ, కరుణ వంటి మానవీయ విలువల పెంపునకు ధ్యానం ఎంతో దోహదపడుతుందన్నారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా మానవాళిని ఏకం చేసే శక్తి ధ్యానానికి ఉందన్నారు. మొత్తం 171 దేశాల్లో ఏకకాలంలో ఈ వేడుకలు జరుపుకోవడం విశేషమన్నారు. ప్రతి ఒక్కరూ నిత్యం ధ్యానాన్ని అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సెంటర్ కోఆర్డినేటర్ డాక్టర్ ప్రసాద్ శివశంకర్, రామక ృష?, చంద్రశేఖర్, కనకదుర్గ, మాధవి తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్లకు ప్రమాణ స్వీకార ఆహ్వానం

**మర్రిగూడ, మేజర్ న్యూస్:** ఎరగండ్లపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు గ్రామ సర్పంచ్ వల్లంల సంతోష్ యాదవ్ మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని హైదరాబాదులో ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. సర్పంచ్ గా విజయం సాధించినందుకు వల్లంల సంతోష్ యాదవ్ కు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సర్పంచ్ తోపాటు ప్యానెల్ మెంబర్స్ ని ఎమ్మెల్యే కూసుకుంట్ల ఘనంగా శాలువాతో సన్మానించారు. నేడు జరగబోయే ప్రమాణ స్వీకారోత్సవానికి మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్లకు సర్పంచ్ సంతోష్ యాదవ్ ఆహ్వానం అందించారు.

## సెమీ క్రిస్మస్ వేడుకలు

మోత్కూర్, మేజర్ న్యూస్: మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలోని గోస్పాల్ చర్చ్ లో క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం మినీ క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. కేక్ కట్ చేయడంతో పాటు, ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చర్చి ఫాదర్ ఆశర్, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు నందగిరి వెంకటేష్ ప్రమాణ స్వీకారం

**చౌటుప్పల్, మేజర్ న్యూస్ :** చౌటుప్పల మండలం గుండ్ల బాబి గ్రామ సర్పంచిగా ఎన్నికైన నందగిరి వెంకటేష్ గౌడ్ నేడు గ్రామ సర్పంచిగా అధికారికంగా పదవి ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఈసందఠరేగా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల మేరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో గ్రామ అభివ ృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతామని తాగునీరు రహదారులు పారిశుద్ధ్యం,వీధి దీపాలు,నిఘా నేత్రాలుపంచాయతీ సేవల బలోపేతం అంటే అంశాలపై ప్రత్యేక ద ృష్టి సారిస్తామని నూతన సర్పంచ్ వెల్లడించారు.

## నాగార్జున స్కూల్ కు అవార్డు

రామన్నపేట మేజర్ న్యూస్:గ్లోబల్ ట్రింప్ ఫౌండేషన్ - బెంగుళూరు ఆధ్వర్యంలో నిర్వహించిన వరల్డ్ ఎడ్యుకేషన్ కాంక్లేవ్ - 2025 కార్యక్రమంలో నాగార్జున స్కూల్ - బెస్ట్ ఎమర్జింగ్ స్కూల్ ఆఫ్ ది ఇయర్ అవార్డు పొందడం జరిగింది.ఈ అవార్డును సీఆర్పీఎఫ్ డి ఐ జి పి బెంగుళూరు ఏ.పద్మ కుమార్ చేతుల మీదగా నాగార్జున స్కూల్ కరెస్పాండంట్ డాక్టర్ నాగరాజు నకిరేకంటి మరియు ప్రిన్సిపాల్ రేఖ.ఎన్ అందుకున్నారు. ఈ సందఠరేగా వారు మాట్లాడుతూ అవార్డు పొందినందుకు సంతోషం వ్యక్తం చేశారు.

## నేడు సర్పంచ్‌గా కొండ శ్రీను ప్రమాణ స్వీకారం

**మునుగోడు,మేజర్ న్యూస్:** మునుగోడు మండలం దుబ్బకాల్వ గ్రామం సర్పంచిగా ఎన్నికైన కొండ శ్రీను వ్యాపారం నుంచి గ్రామ ప్రథమ పౌరుడిగా సేవలు అందించనున్నారు. ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో గ్రామం బీసీ జనరల్ కు రిజర్వ్ కావడంతో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థిగా బరిలో నిలిచారు.వ్యాపార రంగంలో తనదైన గుర్తింపు సంపాదించుకున్న కొండ శ్రీను ప్రజల విశ్వాసంతో గ్రామ ప్రథమ పౌరుడిగా ఎన్నికయ్యారు.నేడు గ్రామ సర్పంచ్‌గా అధికారికంగా పదవి ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల మేరకు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో గ్రామాభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతామని, తాగునీరు, రహదారులు, పారిశుధ్యం, వీధి దీపాలు, పంచాయతీ సేవల బలోపేతం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని నూతన సర్పంచ్ వెల్లడించారు. పార్టీలకు అతీతంగా పారదర్శక పాలన అందిస్తానని ఆయన హామీ ఇచ్చారు.

## రాంజీ బిల్లును ఉపసంహరించాలి

**గరిడేపల్లి, మేజర్ న్యూస్:** గరిడేపల్లి మండల పరిధిలోని అప్పన్న పేటలో ఆదివారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఉపాధి హామీ చట్టాన్ని సవరిస్తూ కేంద్రం తీసుకువచ్చిన బిల్లును ఉపసంహరించాలని డిమాండ్ చేస్తూ నిరసన చేశారు ఆదివారం నాడు వ్యవసాయ కూలీలతో కలిసి సిపిఎం మండల కార్యదర్శి ఎస్ కే యాకూబ్ మాట్లాడుతూ మోడీ గ్రామీణ పేద ప్రజల అభ్యున్నతికి ప్రవేశాఎట్టిన చట్టం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం అన్నారు. కొత్త చట్టం అమలు అయితే ఉపాధి హామీలు ఉన్న పథకాలు నిబంధనలు, మార్గదర్శకాలు రద్దవుతాయని అన్నారు. కార్యక్రమంలో ఎస్కే నాగుల్ మీరా కూరగాయల కమలమ్మ ఆలం వాసు మల్లేశ్వరి ఎస్ కే ఆలీ సింగం రాములు జాన్వి సమ్మక్క గోపి శైలజ కాసింబి పావని సైదాబీ భాస్కర్ కాసింబి సారమ్మ ఇమాంబి లక్ష్మమ్మ బాబు వలి పాల్గొన్నారు .

## ప్రపంచ ధ్యాన దినోత్సవం

**చిట్యాల, మేజర్ న్యూస్:** ప్రపంచ ధ్యాన దినోత్సవం సందర్భంగా ది ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆధ్వర్యంలో చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం ఆవరణలో ది ఆర్ట్ ఆఫ్ లివింగ్ టీచర్ పల్లపు బుద్ధుడు అయ్యప్ప స్వాములకు మెడిటేషన్ చేయించడం జరిగింది. ఈ మెడిటేషన్ కార్యక్రమంలో ఉరుమడ్ల అయ్యప్ప స్వాములు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.